RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా నిజన్
18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:20 TUESDAY ,MAY 19,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :20 మంగళవారం, మే 19, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# కేరళం సిఎంగా సతీశన్ ప్రమాణం

## హాజరైన రాహుల్, ప్రియాంక, ఖర్గే, రేవంత్ రెడ్డి



తెలంగాణ పత్రిక ప్రతినిధి

కేరళ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీడీ సతీశన్ కేరళం రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం గవర్నర్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. కాగా, మొత్తం 20 మందితో మంత్రివర్గం ఏర్పాటు అయింది. సతీశన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగా.. 20 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. - మిగతా2లో

# ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్'కీలకం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం, వీలైనంత వరకూ ఆస్తులకు నష్టం కలగకుండా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు ప్రపంచస్థాయి సాంకేతికతతో విపత్తు రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్‌సైజ్‌లలో భాగంగా, - మిగతా2లో

## 'మన దేశం గురించి తెలియకనే ఆ విమర్శలు'..

# డచ్ ప్రధానికి భారత్ గట్టి కౌంటర్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

భారత్‌లో పత్రికా స్వేచ్ఛ, మైనారిటీల హక్కులపై డచ్ ప్రధానమంత్రి రోబ్ జెట్టన్ చేసిన వ్యాఖ్యలను విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. మన దేశ సామాజిక, ప్రజాస్వామ్య వ్యవస్థపై కనీస అవగాహన, తగిన సమాచారం లేకపోవడం వల్లే ఇలాంటి విమర్శలు చేశారని తిప్పికొట్టింది. ది హేగ్‌లో జరిగిన మీడియా సమావేశంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి సిబి జార్జ్ మాట్లాడుతూ.. కేవలం - మిగతా2లో

# ఇమ్రాన్ పదవీచ్యుతిలో అమెరికా పాత్ర



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ప్రపంచ దేశాలను అల్లకల్లోలంలోకి నెట్టడం అమెరికా నిత్యం చేస్తూనే ఉంటుంది.తన పట్టును కొనసాగించేందుకు అమెరికా చేయని పనులు లేవు. దానికి సలాం అనకుంటే ఆయా దేశాలను అతలాకుతలం చేస్తుంది. శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ లాంటి దేశాలు ఇలా విలవిల్లాడినవే. మనదేశంలోనూ వేలుపెట్టపోయి చేతులు కాల్చుకుందని చెబుతారు.తాజాగా పాక్‌లోనూ ఇలాంటి చర్యలకు దిగినట్లు తాజా వార్తలు రుజువు చేస్తున్నారు. పాక్ ప్రధాని పదవి నుంచి ఇమ్రాన్ ఖాన్‌ను తొలగించడం వెనుక అమెరికా హస్తం ఉందని వెల్లడించే రహస్య దౌత్య - మిగతా2లో

# బండి సంజయ్ రాజీనామా కోరుతూ ఆందోళన



తెలంగాణ పత్రిక ప్రతినిధి

సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత నెలకొంది. బండి భగీరథ్ పోక్సో కేసులో అరెస్టయిన నేపథ్యంలోకేంద్ర మంత్రి బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలని పాత బస్టాండ్ వద్ద నిరసన తెలుపు తున్న బీఆర్ఎస్ నేతల పై బీజేపీ శ్రేణులు దాడికి దిగాయి. ఈ ఘటనలో పలువురు - మిగతా2లో

# ఈపీసెట్ 2026 లో ఎంజేపి విద్యార్థుల హవా



తెలంగాణ పత్రిక ప్రతినిధి

మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సోసైటీ విద్యార్థులు ఈఏపీసెట్ -2026 ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. అగ్రికల్చర్, ఫార్మసీ మరియు ఇంజనీరింగ్ విభాగంలో ఉన్నత విద్యా కోర్సుల కోసం నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షలో 3781 మంది విద్యార్థులు - మిగతా2లో

# ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

## మండిపడ్డ ఎమ్మెల్యే సబితా రెడ్డి



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబిత ఇంద్రా రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా బోంరాస్ పేట మండలంలోని తుంకిమెట్లలో ధాన్యం - మిగతా2లో

# ఈ -గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింపుల్ ఈ -గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వ కేబినెట్ సెక్రెటరీ డాక్టర్ టివి సోమనాథన్ ఆయా రాష్ట్రాల చీఫ్ సెక్రెటరీలను ఆదేశించారు. సోమవారం కేంద్ర కేబినెట్ సెక్రెటరీ తమిళనాడు - మిగతా2లో

# బండి భగీరథ పై అదనపు సెక్షన్లు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

పోక్సో కేసులో అరెస్టయిన బండి భగీరథ్ పై పోలీసులు మరో సెక్షన్ అదనంగా చేర్చారు. బీఎన్ఎస్ 64(2)(ఓ) సెక్షన్‌ను నమోదు చేశారు. బాధితురాలిపై పలుమార్లు అత్యాచారం చేశాడనే ఆరోపణలపై ఈ సెక్షన్ దర్యాప్తు అధికారులు జత చేశారు. దీనిప్రకారం నేరం - మిగతా2లో

# కేరళం సిఎంగా సతీశన్ ప్రమాణం

-మొదటిపేజీ తరువాయి

20 మందిలో 14 మంది తొలిసారిగా బాధ్యతలు చేపట్టినవారే కావడం గమనార్హం. సామాజిక, ప్రాంతీయ, మిత్రపక్షాల సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని కాంగ్రెస్ అధిష్ఠానం మంత్రులను ఎంపిక చేసింది. దీంతో దశాబ్దం తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్) తిరిగి అధికారంలోకి వచ్చింది. కేరళ ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు చేపట్టిన మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, సిద్ధరామయ్య, సుఖ్వీందర్ సింగ్ సుఖు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తదితరులు హాజరయ్యారు. పార్టీ వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. సీఎం సతీశన్ ఆర్థిక, ఓడరేవుల శాఖలతో సహా పలు కీలక పోర్ట్‌ఫోలియోలను తనవద్దే ఉంచుకునే అవకాశం ఉంది. సీనియర్ కాంగ్రెస్ నేత రమేష్ చెన్నితాలకు విజిలెన్స్‌తో పాటు హోం శాఖ బాధ్యతలను అప్పగించనున్నట్లు తెలుస్తోంది. కేరళ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్‌కు రెవెన్యూశాఖ కేటాయించాలని యూడీఎఫ్ నిర్ణయం తీసుకుంది. ఇకపోతే కొచ్చికి సమీపంలోని నెట్టూర్‌లో 1964లో వీడీ సతీశన్ జన్మించారు. వృత్తిరీత్యా న్యాయవాది అయిన ఆయన.. సామాజిక కార్యకర్తగానూ పేరొందారు. కేరళ విద్యార్థి విభాగంతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలైంది. తర్వాత యూత్ కాంగ్రెస్‌లో చేరి, పార్టీని బలంగా ముందుకు తీసుకెళ్లారు. తర్వాత కాంగ్రెస్‌లో ఒక్కో మెట్టూ ఎక్కుతూ ప్రజానేతగా, సంస్కరణాభిలాషిగా ఎదిగారు. 2001లో పరావూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచి, వరుసగా ఆరుసార్లు విజయం సాధించారు. 2021లో ఆయన కెరీర్ మలుపు తిరిగింది. ఆ ఎన్నికల్లో ఎల్‌డీఎఫ్ గెలుపొందగా.. యూడీఎఫ్ విపక్షానికే పరిమితమైంది. కానీ ఆయన అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా నియమితులయ్యారు. అవినీతి, గోల్డ్ స్మగ్లింగ్ వివాదం, శాంతి భద్రతలు, పరిపాలనాపరమైన వైఫల్యాలను ఎత్తిచూపి పినరయి విజయన్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టారు. అందుకే ప్రస్తుతం సీఎం ఎంపిక కోసం ఏఐసీసీ పరిశీలకులు జరిపిన అభిప్రాయ సేకరణలో కూడా ఎమ్మెల్యేలు, ప్రజలు సతీశన్‌కే మద్దతు ఇచ్చారు.

# ప్రమాదాల సమయంలో 'గోల్డెన్ అవర్'కీలకం

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ వద్ద సోమవారం నిర్వహించిన మాక్ డ్రిల్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో విపత్తు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న అత్యుత్తమ విధానాలకు అనుగుణంగా తెలంగాణలో విపత్తు నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రకృతి విపత్తులు, అగ్నిప్రమాదాలను సమర్థవంతంగా ఎదుర్కొవడానికి ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని, అత్యాధునిక పరికరాలను పరిశీలించి, వాటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను, ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ సహకారంతో నిర్వహిస్తున్న ఈ మాక్ డ్రిల్ ద్వారా లభించే అనుభవాలతో అధికారులు విపత్తుల సమయంలో మరింత బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. వరదలు, అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వేగవంతమైన స్పందన, వివిధ శాఖల మధ్య సమన్వయం, ముందస్తు సన్నద్ధత ఎంతో కీలకమని ఆయన అన్నారు. విపత్తులు సంభవించినప్పుడు మొదటి గంట ఎంతో కీలకమైనదని, దానిని 'గోల్డెన్ అవర్'గా పరిగణించాలని పేర్కొన్నారు. ఆ సమయంలో సిబ్బంది అంతా పూర్తి సమన్వయంతో పని చేస్తూ, అందుబాటులో ఉన్న అత్యాధునిక ఎక్విప్‌మెంట్‌ను సరిగ్గా వినియోగించి ప్రజలకు తక్షణ సేవలు అందించాలన్నారు. అగ్ని ప్రమాదాలు, వరదల సమయంలో అన్ని వ్యవస్థలు సకాలంలో స్పందించి ఆస్తి, ప్రాణ నష్టాలను కనిష్ట స్థాయికి తగ్గించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రమాదం జరిగిందనే కాల్ రాగానే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా సరైన సమయంలో, సరైన ప్రాంతానికి చేరుకుని బాధిత ప్రజలకు సకాలంలో వైద్య, రక్షణ సేవలు అందించడం అధికారుల బాధ్యత అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. వరదలు, అగ్నిప్రమాదాలు, ఆకస్మిక ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, వేగంగా సహాయక చర్యలు చేపట్టడం, అత్యవసర సేవలను సమన్వయం చేయడం కోసం ఇటువంటి మాక్ డ్రిల్‌లు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన గత చరిత్రను గుర్తు చేశారు. 1908లో సంభవించిన హైదరాబాద్ మహావరదలను, ఇటీవలి కాలంలో వచ్చిన గోదావరి కృష్ణా నదుల వరదలను ప్రస్తావిస్తూ... విపత్తుల విషయంలో అప్రమత్తత లేకపోతే ఎంతటి ఘోర నష్టం జరుగుతుందో చరిత్ర చెబుతోందన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక పరికరాలు, శిక్షణ పొందిన రెస్క్యూ బృందాలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అడవుల్లో సంభవించే అగ్నిప్రమాదాలు పచ్చదనాన్ని నాశనం చేస్తుంటే, పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న అగ్నిప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా విపత్తుల సమయంలో చేపట్టిన రక్షణ చర్యలను అధ్యయనం చేస్తూ తెలంగాణలో అత్యుత్తమ విపత్తు నిర్వహణ వ్యవస్థను రూపొందిస్తున్నామని స్పష్టం చేశారు. మాక్ డ్రిల్‌లో భాగంగా గాలితో నింపే లైఫ్ బోట్లు, నీటిలో చిక్కుకున్న వారిని రక్షించే అత్యాధునిక సాంకేతిక పద్ధతులు, అత్యవసర తరలింపు చర్యలు, సమన్వయంతో కూడిన రెస్క్యూ ఆపరేషన్‌లను ప్రత్యేక బృందాలు ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపించాయి. అనంతరం మంత్రి నెక్లెస్ రోడ్ బోటింగ్ క్లబ్‌ను సందర్శించి అక్కడి రెస్క్యూ కార్యకలాపాలను స్వయంగా పరిశీలించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంత విస్తృత స్థాయిలో మాక్ ఎక్సర్‌సైజ్‌లు నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్, విపత్తు నిర్వహణ శాఖ ,జిల్లా అధికారులను మంత్రి అభినందించారు. ఈ భారీ మాక్ డ్రిల్ కార్యక్రమంలో విపత్తు నిర్వహణ శాఖ కార్యదర్శి దాసరి హరిచందన, తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, ఎన్‌డీఎంఏ లీడ్ కన్‌స్టలెంట్ మేజర్ జనరల్ (రిటైర్డ్) సుధీర్ బెల్ పాల్గొన్నారు.వీరితో పాటు పోలీస్, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ , రెవెన్యూ, వైద్య ఆరోగ్య, జీహెచ్‌ఎంసీ , హైడ్రా, పరిశ్రమలు, రవాణా, పశు సంవర్ధక, వెటర్నరీ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని మాక్ డ్రిల్‌ను విజయవంతం చేశారు.

# ఈసెట్ 2026లో ఎంజేపి విద్యార్థుల హవా

-మొదటిపేజీ తరువాయి

వీరిలో ఐదువేల లోపు ర్యాంక్ 46మంది విద్యార్థులు, పదివేల లోపు ర్యాంక్ 178 మంది విద్యార్థులు సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో హర్షిణి (516వ ర్యాంక్), కల్పిత (1315 ర్యాంక్), కె. శ్రవణ్ కుమార్ (1377 ర్యాంక్), టి. నవ్య(1692 ర్యాంక్) అత్యుత్తమ ర్యాంక్ సాధించగా, ఇంజనీరింగ్ విభాగంలో బి. అనిరుధ్ (3513 ర్యాంక్ ), జి. వినోద్ కుమార్ (3568 ర్యాంక్ ), ఎన్. రుషిక్ వర్మ (4433 ర్యాంక్) సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో మొత్తం 1626 మంది ఎంజెపి విద్యార్థులు కాగా వీరిలో ఐదు వేల లోపు ర్యాంక్ సాధించిన వారు 43 మంది విద్యార్థులు, పదివేల లోపు ర్యాంక్ సాధించిన వారు 122 మంది విద్యార్థులు ఉన్నారు. 20000 లోపు ర్యాంక్ 247 మంది విద్యార్థులు, 40000 లోపు ర్యాంక్ 703 మంది విద్యార్థులు సాధించారు. ఇంజనీరింగ్ విభాగంలో 2155 మంది విద్యార్థులు కాగా వారిలో 5000 లోపు ర్యాంక్ ముగ్గురు విద్యార్థులు, 10000 లోపు ర్యాంక్ 56 మంది విద్యార్థులు, 20000 లోపు ర్యాంక్ 167 మంది విద్యార్థులు, 40000 లోపు ర్యాంక్ 412 మంది విద్యార్థులు సాధించారు. ఉన్నత విద్యా కోర్సుల్లో చేరేందుకు అరజత సాధించిన విద్యార్థులను, బోధన సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు, ముఖ్య కార్యదర్శి బాల మాయా దేవి గారు, ఎం జె పి కార్యదర్శి బడుగు సైదులు గారు అభినందించారు. ఈ ఫలితాలు బీసీ గురుకుల విద్యాసంస్థల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, ప్రత్యేక శిక్షణ, క్రమశిక్షణకు నిదర్శనంగా నిలుస్తున్నాయని వారు కొనియాడారు. ప్రభుత్వం గురుకుల విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రత్యేక దృష్టి సారించిందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు మెరుగు పరిచామని, ప్రత్యేక ఆన్ లైన్ కోచింగ్ ద్వారా విద్యార్థులకు అవసరమైన పోటీ పరీక్షల శిక్షణ అందిస్తున్నామని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండు కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ మాత్రమే ఉండగా గత ఏడాది కొత్తగా పది సిఓఇలు లు, ఈ ఏడాది మరో పది సిఓఇలు ఏర్పాటు చేశామన్నారు. వచ్చే ఏడాది మరింత ఎక్కువ సంఖ్యలో బీసీ గురుకుల విద్యార్థులు ఉన్నత విద్యా కోర్సులకు శిక్షణ తీసుకుని అత్యుత్తమమైన ఫలితాలు సాధిస్తారని ఆయన ఆకాంక్షించారు.

# బండి భగీరథ పై అదనపు సెక్షన్లు

-మొదటిపేజీ తరువాయి

ఆ తరువాత బాధితురాలి నుంచి మహిళా అధికారులు వాంగ్మూలం తీసుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు బాధితురాలు నిజం చెప్పకుండా ఉండేలా ఒత్తిళ్లు తెచ్చారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో అన్ని వైపుల నుంచి ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగడంతో.. ప్రభుత్వం సోమవారం కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్‌ను ప్రత్యేక దర్యాప్తు అధికారిగా నియమించింది. వెంటనే దర్యాప్తును చేపట్టిన రితిరాజ్ సోమవారం సాయంత్రం పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఘటన గురించి ఆరా తీశారు. అప్పటికే పోలీసులు బాధితురాలి నుంచి తీసుకున్న వాంగూల్మాన్ని పరిశీలించారు. అందులో స్పష్టత లేకపోవడంతో మరింత లోతుగా దర్యాప్తు ప్రారంభించారు. మంగళవారం నేరుగా బాధితురాలిని కలిసి జరిగిన విషయం తెలుసుకున్నారు. పోక్సో కేసు దర్యాప్తులో మహిళా అధికారులు ఫ్రెండ్లీ వాతావరణంలో బాధితురాలి నుంచి జరిగిన ఘటనకు సంబంధించిన అంశాలను సేకరించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే రితిరాజ్ నేరుగా బాధితురాలి ఇంటికి వెళ్లి ఆమెతో చాలాసేపు మాట్లాడినట్టు తెలిసింది. బాధితురాలు చెప్పిన విషయాలకు పోలీసులు కేసు నమోదు చేసిన సెక్షన్లకు పొంతన లేని విషయాన్ని ఆమె గుర్తించారు. బాధితురాలు చేసిన ఆరోపణలు పోక్సో చట్టంలోని సెక్షన్ 5(1), 6ల పరిధిలోకి వస్తాయి. బాధితురాలిపై పలుమార్లు లైంగికదాడి జరిగినట్టు ఆరోపణలుంటే ఈ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని చట్టం సూచిస్తున్నది. బాధితురాలు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా జరిగిన నేరం అత్యంత తీవ్రమైనదని గ్రహించిన డీసీపీ ఆ మేరకు కేసులో సెక్షన్లను అలర్ట్ చేయించారు. పోక్సో చట్టంలోని సెక్షన్ 5(1) రెడ్ విత్ 6ను జోడించారు. సెక్షన్ల ప్రకారం నేరం రుజువైతే.. నిందితుడికి 20 ఏండ్లకు తగ్గకుండా జైలు శిక్ష లేదా జీవిత ఖైదు విధించే అవకాశాలున్నాయ.

## ఇమ్రాన్ పదవీచ్యుతిలో అమెరికా పాత్ర

-మొదటిపేజీ తరువాయి

సమాచారం తాజాగా లీక్ అయ్యింది. దీనికి సంబంధించిన అసలు పత్రాన్ని ఇన్వెస్టిగేటివ్ పత్రిక డ్రాప్ సైట్ ప్రచురించింది. ఇందులో వెల్లడించిన వివరాల ప్రకారం.. 2022, ఏప్రిల్‌లో ఇమ్రాన్‌ఖాన్‌కు వ్యతిరేకంగా పాకిస్థాన్ అసెంబ్లీలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. అంతకు ముందు అమెరికాలోని పాకిస్థాన్ రాయబారి అసద్ మజీద్ ఖాన్‌తో అమెరికా హోంశాఖలోని దక్షిణ- మధ్య ఆసియా వ్యవహారాల సహాయ కార్యదర్శి డోనాల్డ్ లూ సమావేశమయ్యారు. అందులో వారు ఇమ్రాన్‌ను పదవి నుంచి తొలగించి జైల్లో పెట్టాలని అప్పుడే అమెరికా-పాక్ బంధం మరింత బలపడుతుందని చర్చించుకొన్నట్లు తెలుస్తోంది. అనంతరం ఇమ్రాన్ ఖాన్ ప్రధాని పదవి నుంచి వైదొలగడంతో షెహబాజ్ షరీఫ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం విషయంలో ఇమ్రాన్‌ఖాన్ తటస్థ వైఖరి కారణంగానే ఆయన్ను ప్రధాని పదవి నుంచి తప్పించాలని అమెరికా నిర్ణయించినట్లు పాకిస్థాన్‌లో లీకైన దౌత్య సమాచారం వెల్లడించింది. పాక్ రాయబారి, అమెరికా ప్రభుత్వాధికారుల మధ్య భేటీకి ముందు.. ఇమ్రాన్ ఖాన్ పాకిస్థాన్‌లో భారీ ర్యాలీ చేపట్టారు. తనను పదవి నుంచి తొలగించడానికి స్థానిక పార్టీలు, అధికారులతో కలిసి అమెరికా కుట్ర పన్నుతోందని ఆరోపించారు. కాగా ఆయన వ్యాఖ్యలను పాక్ ప్రభుత్వం, అమెరికా ఖండించాయి. అనంతరం తోషాఖానా కేసులో ఆయనకు జైలు శిక్ష పడింది. నాటినుంచి ఇమ్రాన్ జైల్లోనే ఉన్నారు. ఇటీవల ఆయన పై హత్యాయత్నం కూడా జరిగిందని వార్తలు వచ్చాయి. మొత్తంగా అమెరికా తీరుతో ప్రపంచ దేశాలు అప్రమత్తంగా ఉండకుంటే అంతే సంగతులు.

## 'మన దేశం గురించి తెలియకనే ఆ విమర్శలు'.. డచ్ ప్రధానికి భారత్ గట్టి కౌంటర్

-మొదటిపేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశానికి ముందు రోబ్ జెట్టన్ భారత్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో కేవలం పత్రికా స్వేచ్ఛతో పాటు మైనారిటీల హక్కులు ఒత్తిడిలో ఉన్నాయని నిరాధార ఆరోపణలు చేశారు. దీనిపై తమ ప్రభుత్వం ఆందోళన చెందుతోందని ఓ వార్తాపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. ఇలాంటి అంశాలను తాము క్రమం తప్పకుండా భారత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. డచ్ ప్రధాని వ్యాఖ్యలకు భారత్ తన ప్రజాస్వామ్య బలాన్ని తెలియజేసేలా గణాంకాలతో కూడిన కౌంటరిచ్చింది. భారత్ 140 కోట్ల జనాభాతో, 5,000 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన గొప్ప వైవిధ్యభరితమైన దేశమని జార్జ్ గుర్తుచేశారు. హిందూ, బౌద్ధ, జైన, సిక్కు మతాలు ఇక్కడే పుట్టాయని తెలిపారు. అన్ని మతాలు శతాబ్దాలుగా వర్ధిల్లుతున్నాయని చెప్పారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 90 శాతం కంటే ఎక్కువ మంది ఓటర్లు పాల్గొనడమే భారత ప్రజాస్వామ్య శక్తికి నిదర్శనమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు దేశంలో మైనారిటీల జనాభా 11 శాతంగా ఉంటే ప్రస్తుతం అది 20 శాతానికి పైగా చేరిందని ఇది మన సమ్మిళితత్వానికి నిదర్శనమని జార్జ్ కౌంటర్ ఇచ్చారు. అయితే, మోదీతో భేటీ అనంతరం డచ్ ప్రధాని జెట్టన్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. ఇరు దేశాలూ ప్రజాస్వామ్యానికి, సుపరిపాలనకు ఎంతో ప్రాధాన్యం ఇస్తాయని పేర్కొనడం గమనార్హం.

## బండి సంజయ్ రాజీనామా కోరుతూ ఆందోళన

-మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ నేతలు గాయపడ్డారు. బీజేపీ శ్రేణులు దాడికి పాల్పడినప్పటికీ బీఆర్ఎస్ నేతలు నిరసనలు ఆపలేదు. బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ క్రమంలో ఉద్రిక్తతలు తలెత్తడంతో జిల్లా ఎస్పీ మహేశ్ బి గితే, డీఎస్పీ నాగేంద్రచారి బీజేపీ నేతలను అడ్డుకున్నారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇక బీఆర్ఎస్ నేతలను సముదాయించి పంపించారు.

## ధాన్యం కొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు పరిస్థితి దీనంగామారిందన్నారు. వర్షాలకు తడిసి ధాన్యం మొలకలు వచ్చాయన్నారు. సీఎం సొంత నియోజకవర్గంలో రైతుల పరిస్థితి ఈ విధంగా ఉంటే రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేదంటో పె÷-దదె ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్మంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ , తదితరులు పాల్గొన్నారు.

## ఈ -గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు

-మొదటిపేజీ తరువాయి

సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ-గవర్నెన్స్ విధానాన్ని వివరించారు. ప్రజలకు పాదర్శకంగా సులభతరమైన పౌర సేవలను అందిస్తున్నామని, ఎప్పటికప్పుడు వివిధ విభాగాల వారీగా ఆన్ లైన్‌లో డ్యాష్ బోర్డుల ద్వారా తెలియ జేస్తున్నామన్నారు. మున్సిపల్, ఇండస్ట్రీస్, ఎడ్యుకేషన్, ఎనర్జీ, రెవెన్యూ తదితర శాఖల్లో ఈ-గవర్నెన్స్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. కేబినెట్ సెక్రెటరీ సిఎస్ కె.రామకృష్ణారావును ఈ-గవర్నెన్స్ విధానం పై అభినందించారు. తమిళనాడు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని కూడా అధ్యయనం చేసి ప్రజలకు ఎలాంటి ఆర్థికభారం, ఇతర ఇబ్బందులు కలగకుండా రాష్ట్రంలో ఈ-గవర్నెన్స్ విధానాల్లో మార్పులు చేస్తామన్నారు. సమావేశంలో స్పెషల్ సిఎస్ నవీన్ మిట్టల్, ముఖ్యకార్యదర్శి యోగితారాణా, శీకాగోయల్, సెక్రెటరీలు రఘునందన్ రావు, ఇ.శ్రీధర్, అనితా రామచంద్రన్, హౌసింగ్ ఎం.డి వి.పి. గౌతం, సెర్ప్ సిఇఒ దివ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో ప్రారంభమైన క్రీడా యువజన వారోత్సవాలు






చండూర్ తెలంగాణ పత్రిక మే 18

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 18 నుండి 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న క్రీడా మరియు యువజన వారోత్సవాల కార్యక్రమం సోమవారం నాడు చండూరు మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ఎంఈఓ ఉట్కూరు సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో బి. యాదగిరి మరియు కౌన్సిలర్లు హాజరై వారు మాట్లాడుతూ యువత, విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి క్రీడల పట్ల అవగాహన పెంచడం మరియు యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం నాడు స్థానిక చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్థానిక ఫిజికల్ డైరెక్టర్లు, చండూరు పట్టణ యూత్ మరియు వాకర్స్, విద్యార్థులు మొదలైన వారితో ధ్యానం, యోగ , చండూరు మెయిన్ రోడ్ వెంట 2 ఖ తీబఅ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కటకం రమేష్, తేలుకుంట రాజకుమారి చంద్రశేఖర్, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు, కో ఆప్షన్ సభ్యులు ఖలీల్, పోలీస్ సిబ్బంది ,మున్సిపల్ సిబ్బంది , పంచాయతి కార్యదర్శులు మొదలైన వారు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక తో పర్యాటక రంగానికి సరికొత్త కళ





-హెరిటేజ్ వాక్, పర్యాటక క్లబ్ పోస్టర్స్ ను ఆవిష్కరించిన

-జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మే 18:

99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తన ఛాంబర్లో పర్యాటక శాఖకు సంబంధించిన బ్రోచర్, పోస్టర్ల ను ఆవిష్కరించారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక వారసత్వ సంపదను, పర్యాటక శోభను ప్రపంచానికి చాటిచెప్పేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా మే 18 నుంచి 23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక వారోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా తేదీ.20-05-2026 బుదవారం ములుగు మండలంలోని జాకారం శివాలయం వద్ద హెరిటేజ్ వాక్ నిర్వహించాలని జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీకి ఆదేశిస్తూ పలు సూచలనలు చేశారు. తేది.21-05-2026 గురువారం యూట్యూబర్స్ సోషల్ మీడియా, ఇన్ఫ్లుయెన్సర్స్ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా పౌర సంబంధాల అధికారినీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు, జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, ఏవో రాజ్ కుమార్, డిపిఆర్ఓ, జిల్లా స్పోర్ట్స్ అధికారి, టూరిజం శాఖ సిబ్బంది, గైడ్స్, టూరిస్ట్ పోలీస్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు

చండూర్ తెలంగాణ పత్రిక మే 18

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో చండూర్ సబ్ స్టేషన్ ఆవరణలో సోమవారం మేడే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కోశాధికారి యం.డి.షరీఫ్ పాష మేడే జండా ను ఆవిష్కరించినారు. జెండా ఆవిష్కరణ అనంతరం బాణాసంచాలతో మేడే సంబురాలు జరిపారు. అనంతరం ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన 1104 యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా కార్యదర్శి ఎన్. వెంకటయ్య గారు హాజరై మాట్లాడుతూ ఏ రాజకీయ పార్టీల తో సంబంధం లేకుండా నిరంతరం విద్యుత్ కార్మికుల సమస్యలపై పోరాడే ఏకైక యూనియన్ 1104 యూనియన్ అని అలాగే సంస్థలో విద్యుత్ కార్మికులు నిరంతరం కష్టపడి 24 గంటలు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నారని, ఆర్టిజన్ కార్మికులకు గ్రేడ్ ల వారీగా ప్రమోషన్లు కల్పించాలని, పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతన సవరణ చేయాలని, విద్యుత్ కనెక్షన్ల సంఖ్య పెరిగి లైన్ మెన్ లపై అధిక పని భారం పడుతుందని క్షేత్రస్థాయిలో జూనియర్ లైన్ మాన్ ల పోస్టులు భర్తీ చేసి



పని భారం తగ్గించాలని, విద్యుత్ సంస్థలో పని చేస్తున్నటువంటి కార్మికులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. సమావేశా నంతరం డివిజన్ కోశాధికారి షరీఫ్ పాష ఆధ్వర్యంలో జిల్లా నాయకులను, డివిజన్ నాయ కులను షాలువలతో ఘనంగా సత్కరించినారు. ఇట్టి కార్యక్రమంలో నల్లగొండ జిల్లా కార్య నిర్వహణ అధ్యక్షులు,డివిజన్ కార్యదర్శి టి. శ్రీనివాసులు, డివిజన్ అధ్యక్షులు రాంబాబు, డివిజన్ అదనపు కార్యదర్శి ఆర్.బాలు నాయక్, డివిజన్ కోశాధికారి యం.డి. షరీఫ్ పాష,డివిజన్ జాయింట్ కార్యదర్శి లింగయ్య,డిస్కం ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.ముత్తయ్య, ,చండూర్ సెక్షన్ లీడర్ షజ్జు పాష , సబ్ డివిజన్ లీడర్ అశోక్, ఎల్లేశం, ముత్యంరెడ్డి, దోటి శ్రీను, యం. వెంకన్న, సైదులు, యాసిన్, రమేష్ , అద్దంకి వెంకన్న ,సురేష్ రెడ్డి, మీటర్ రీడర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ మందుల డెలివరీకి వ్యతిరేకంగా మెడికల్ షాపులు బంద్





తెలంగాణ పత్రిక/అశ్వారావుపేట(మే18):

ఆల్ ఇండియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపు మేరకు మే 20వ తేదిన బుధవారం మెడికల్ షాపులు బంద్ చేస్తున్నామని దమ్మపేట, అశ్వారావుపేట మండలాలకు చెందిన మెడికల్ షాప్ యజమానులు సోమవారం అశ్వారావుపేట అశాసనసభ్యులు జారె ఆదినారాయణ, సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ లను కలిసి మెమొరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా బంద్ చేసే రోజున ప్రమాదకర పరిస్థితి ఉంటే షాప్ తెరిసి మందులు ఇస్తామని తెలియజేశారు. ఈ బంద్ చేయడానికి కారణం ఆన్ లైన్ మందులు డెలివరీ అన్నారు. మందుల అమ్మకం అనేది ఒక వృత్తి మరియు సేవ అలాంటిది కార్పొరేట్ సంస్థల భారీ డిస్కౌంట్ పేరుతో అమ్మకాలు చేస్తూ లక్షలాది మంది కెమిస్టుల మనుగడను ప్రశ్నార్థకం అయ్యింది అని ప్రజారోగ్యాన్ని రక్షించలన్నా ఆన్ లైన్ అమ్మకాలు ఆపాలని దమ్మపేట, అశ్వారావుపేట మండలాల ఉమ్మడి కెమిస్ట్ డ డ్రగ్గిష్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొనిజర్ల ఉమామహేశ్వరరావు తెలియజేశారు. కావున ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట, అశ్వారావుపేట మెడికల్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు



తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మే 18:



సోమవారం తాడ్వాయి మండలం మేడారం లోని శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు దర్శించుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ కు గిరిజన సంస్కృతి సంప్రదాయాల డోలు వాయిద్యాల నడుమ ఆలయ ప్రాంగణంలో పూజారులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ వన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు.

# 2కేరన్ ప్రారంభించిన ఎంపీడీవో శ్రీధర్, ఎస్సై షేక్ జుబేర్



తానూర్:18మే(తెలంగాణ పత్రిక)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక-99 కార్యచరణలో భాగంగా నిర్వహించిన 2కే రన్‌ను ఎంపీడీఓ, ఎస్సై జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక బస్టాండ్ వద్ద ప్రారంభమైన ఈ 2కేరన్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజలల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత భావనను పెంపొందించడం లక్ష్యంగా ఈ 2కే రన్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీధర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక-99 కార్యక్రమాలు గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న ముఖ్యమైన కార్యక్రమాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎస్సై షేక్ జుబేర్ మాట్లాడుతూ యువత క్రీడలు, వ్యాయామం పట్ల ఆసక్తి పెంచుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని సూచించారు. 2కేరన్ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాయిబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉప సర్పంచ్ పారుక్, కార్యదర్శి షఫిక్ , మాజీ సర్పంచ్ మాధవరావు పాటిల్, వివిధ శాఖ అధికారులు, విద్యార్థులు, యువకులు ,గ్రామస్తులు, పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, గ్యాస్, డీజిల్, ధరలు వెంటనే తగ్గించాలి



-వెల్దుర్తి మండల సిపిఎం కార్యదర్శి గౌరీ

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 18 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గౌరీ మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్య ప్రజలపై తీవ్ర భారం మోపుతున్నాయని, గ్యాస్ ధరలు కూడా పేదలు కొనలేని స్థాయికి చేరాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ధరలు తగ్గించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గౌరీ, మండల కమిటీ సభ్యులు వెంకటి, సాయిలు, అశోక్, బాబు, నర్సింలు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం


## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి



పెద్దపల్లి, ప్రతినిధి మే 18 ( తెలంగాణ పత్రిక )

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షసమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన వడాల పద్మ రెండవ కూతురు కళ్యాణ లక్ష్మి దరఖాస్తు తీసుకునేందుకు ఆధార్ నెంబర్ తీసుకోవడం లేదని దీనికి సంబంధించి సవరణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మీసేవ రెవెన్యూ అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. శ్రీరాంపూర్ మండలం భీమారం పల్లి గ్రామానికి చెందిన ఎడ్ల రమ్య తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ అధికారికి రాస్తూ అర్హత పరిశీలించే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ముత్తారం మండలం ఇప్పలపల్లి గ్రామానికి చెందిన సంతోష్ కుమార్ తమ గ్రామంలోని సర్వే నెంబర్ 107/బి/2/2 లో మూడు ఎకరాల విస్తీర్ణం భూమి ఉందని ఇక్కడ కాల్వ లేకున్నా ఉన్నట్లు చూపుతూ 47 గుంటల భూమి మా పేరు నుంచి తొలగించారని దీని సవరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ డీ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలి.
-దుబ్బాక ఎస్ఐ కీర్తి రాజు.

దుబ్బాక, మే18 (తెలంగాణ పత్రిక):



ప్రజలు విలువైన బంగారు ఆభరణాలు ధరించి రాత్రి వేళలో ఇండ్లకు తాళాలు వేసి ఆరు బయట, డాబాల పైన పడుకోవడం వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఎక్కువ ఉందని సోమవారం దుబ్బాక ఎస్ఐ కీర్తి రాజు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దుబ్బాక మండలంలోనీ ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని, విలువైన ఆభరణాలను, ఇంట్లో ఉంచి తాళం వేసి, రాత్రి వేళలో ఆరుబయట నిద్రించడం అంత మంచిది కాదని అలా చేస్తే ఇంకా ఎక్కువ దొంగతనాలు జరగడానికి ఎంతో ఆస్కారం ఉంటుందని, అలా చేయకూడదని విజ్ఞప్తి చేశారు. రాత్రి వేళలో గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామాలలో ఉన్న సర్పంచ్ లు, గ్రామ పెద్దలు, ప్రజలు, వివిధ సంఘాల వారి సహకారంతో సీసీ కెమెరాల ఏర్పాటుపై ఆలోచించాలనీ సూచించారు. సీసీ కెమెరాలు ఉన్నట్లు అయితే నేరాలు జరిగినప్పుడు నిందితులను పట్టుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.

## ఎమ్మెల్యేకు ఆశ కార్యకర్తల వినతి

-న్యాయపరమైన డిమాండ్లను అమలు చేయాలి

ముధోల్: 18మే(తెలంగాణ పత్రిక)



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఆశ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తుందని నియోజకవర్గ ఆశ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం భైంసా పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు అందించి, రూ.18 ఫిక్స్ వేతనాన్ని అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆశ కార్యకర్తలకు రూ.1500 వెంటనే అమలు చేయాలన్నారు.2021 జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి , ఏరియర్స్ చెల్లించే విధంగా చూడాలన్నారు. 2022 నుండి 2025 వరకు లెప్రసి సర్వే, పల్స్ పోలియో, ఎన్నికల డ్యూటీ ల డబ్బులు ఇప్పటివరకు పెండింగ్లో ఉన్నాయని పేర్కొన్నారు. గతంలో ఆశలు ఇచ్చిన హామీల మేరకు ప్రసూతి సెలవులను కల్పిస్తూ జీ వో ను వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ప్రభుత్వం ఆశ కార్యకర్తలకు రెస్ట్ రూములను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలన్నింటిని ఆశ కార్యకర్తలకు అమలు చేయాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆశ కార్యకర్తలు గ్రామీణ ఆరోగ్య వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ఆశ కార్యకర్తల డిమాండ్లను పరిష్కరించే విధంగా చూస్తానని ప్రతినెల ఒకటో తేదీ లోపు జీతాలు చెల్లించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమ న్యాయపరమైన డిమాండ్ల సాధనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ వినతి పత్రం అందజేసిన వారిలో విజయలక్ష్మి, సుజాత,సులోచన,గిరిజ, కమలవతి, మౌనిక,ఇంద్ర మల,శ్రీలత,విజయ తోపాట్ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఫోన్‌పే కంపెనీలో ఉద్యోగాల భర్తీకి ఈ నెల 22న జాబ్ మేళా

-జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్

పెద్దపల్లి , ప్రతినిధి మే18 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఫోన్‌పే కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 22 శుక్రవారం రోజున జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఫోన్‌పే కంపెనీలో మొత్తం 50 బిజినెస్ డెవలప్‌మెంట్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్ లేదా ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగిన వారు అర్హులని, వయస్సు 18 నుంచి 38 సంవత్సరాల మధ్య ఉండాలన్నారు. కేవలం పురుష అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ.18 వేల నుండి రూ.22 వేల వరకు వేతనం అందజేయనున్నట్లు, ఎంపికైన అభ్యర్థులు పెద్దపల్లి, రామగుండం, జమ్మికుంట, మంథని, కాళేశ్వరం, కాటారం, హుజూరాబాద్, హుస్నాబాద్ ప్రాంతాలలో విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు.ఆసక్తి ఉన్నవారు మే 22న ఉదయం 11 గంటలకు సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీలు, అప్‌డేటెడ్ బయోడేటా /రెజ్యూమే, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో పాటు అనుభవం ఉంటే ఎక్స్‌పీరియన్స్ లెటర్ తీసుకొని రూమ్ నెంబర్ 233, మొదటి అంతస్తు, జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం పెద్దపల్లిలో హాజరై తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని



జిల్లా ఉపాధి అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## రాజేంద్రనగర్‌లో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

రాజేంద్రనగర్ ప్రతినిధి మే 18 తెలంగాణ పత్రిక.

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని స్ప్రింగ్ ఫీల్డ్ హై స్కూల్ 1999--2000 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత వైభవంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించబడింది. దాదాపు రెండు దశాబ్దాల సుదీర్ఘ విరామం తర్వాత సహ విద్యార్థులంతా ఒకే వేదికపైకి చేరుకోవడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది.?గురువందనం - జ్ఞాపకాల పందిరి ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులతో పాటు నాటి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తాము పాఠశాలలో గడిపిన మధురస్మృతులను, చిన్ననాటి అల్లరిని ఉపాధ్యాయులతో పంచుకుంటూ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజంలో ఉన్నత స్థానాల్లో నిలబెట్టిన గురువులను విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించి, పాదాభివందనం చేశారు. ఉపాధ్యాయులు సైతం తమ పాత విద్యార్థుల ఎదుగుదలను చూసి గర్వపడుతూ వారిని ఆశీర్వదించారు. జీవిత ప్రయాణాల పంపకం పరిచయాల అనంతరం పూర్వ విద్యార్థులు ప్రస్తుతం తాము స్థిరపడిన రంగాలు, ఉద్యోగ అనుభవాలు మరియు జీవిత ప్రయాణంలోని విజయాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, సరదా ఆటపాటలు, సంభాషణలు, మరియు పాత స్నేహితులతో కలిసి దిగిన గ్రూప్ ఫోటోలు ఈ సమావేశానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాల్గొన్న ముఖ్యులు ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన రాఘవేందర్ గౌడ్, మహేష్ యాదవ్, దివాకర్, వినయ్ కుమార్




రాకేష్ వర్మ, ప్రకాష్, కార్తీక్, సురేష్ బాబు జస్వంత్, తన శేఖర్, రఘువీర్, కరుణాకర్ ప్రశాంత్ పాటిల్, మహేందర్, పంకజ్, జి. మహేష్ రాకేష్ కావలి, ప్రవీణ్ రెడ్డి మరియు ఇతర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా, కార్యక్రమ నిర్వాహకులు ఈ సమ్మేళనానికి విచ్చేసి, విజయవంతం చేసిన గురువులకు, సహ విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## దివ్యాంగుల సాధికారతకు సహాయ ఉపకరణాలు ఎంతో దోహదం





-జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం
-75 మంది దివ్యాంగులకు 94 సహాయ ఉపకరణాల పంపిణీ
-దివ్యాంగుల స్వావలంబనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,ప్రతినిధి మే18 ( తెలంగాణ పత్రిక )

దివ్యాంగుల సాధికారతకు సహాయ ఉపకరణాలు ఎంతో దోహదం అవుతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు.పెద్దపల్లి పట్టణంలోని జడ్పీ హెచ్ఎస్ బాలికల పాఠశాలలో అలీమ్కో సంస్థ ఆధ్వర్యంలో, సమగ్ర శిక్ష మరియు జిల్లా విద్యాశాఖ కార్యాలయం పెద్దపల్లి సంయుక్తంగా నిర్వహించిన దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, దివ్యాంగుల సాధికారత కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. దివ్యాంగులు విద్య, ఉపాధి రంగాల్లో ముందుకు రావడానికి అవసరమైన సహకారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సహాయ ఉపకరణాలు వారి దైనందిన జీవితాన్ని సులభతరం చేయడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ క్యాంప్‌లో మొత్తం 75 మంది దివ్యాంగులకు 94 ఉపకరణాలు అందజేశారు. వాటిలో ట్రై సైకిళ్లు, 6 సీపీ చెయిర్లు, 40 టీఎల్ఎం కిట్లు, 1 విజువల్లి ఇంపెయర్డ్ కిట్ (సుగమ్య కేన్), 18 వీల్ చెయిర్లు, 28 హియరింగ్ ఎయిడ్స్, 1 రోలేటర్ పంపిణీ చేశారు.దివ్యాంగులకు అవసరమైన సహాయక ఉపకరణాలు అందించడం ద్వారా వారి దైనందిన జీవితంలో మరింత స్వావలంబన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి శారద, సీఎంఓ కవిత, కోఆర్డినేటర్ మల్లేష్ గౌడ్, హెచ్ఎం అరుణ , అన్ని మండలాల ఐఈఆర్పీలు పాల్గొన్నారు.

## ఉత్తరాల పంపిణీలో తీవ్ర జాప్యం రామవరం పోస్టుమ్యాన్ పై ప్రజల ఆగ్రహం

-సర్టిఫికెట్లు, ఆధార్, పాన్ కార్డుల పంపిణీలో నిర్లక్ష్యం ఆరోపణలు

కొత్తగూడెం, మే 18:(తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం పోస్టాఫీస్ పరిధిలో పనిచేస్తున్న పోస్టుమ్యాన్ విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నాడంటూ స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా విద్యార్థులకు సంబంధించిన డిగ్రీ, పీజీ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు, పాన్ కార్డుల పంపిణీలో నెలల తరబడి జాప్యం జరుగుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుండి రామవరం ప్రాంతానికి చెందిన ఓ విద్యార్థికి పంపిన డిగ్రీ సర్టిఫికెట్ ఆరు నెలల పాటు అందించక పోవడంతో అతడు ఉద్యోగ అవకాశాలను కోల్పో యినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదే విధంగా 3 ఇంక్లైన్, వనం దాస్ గడ్డ ప్రాంతాలకుచెందిన పలువురు విద్యార్థుల సర్టిఫికెట్లు కూడా ఆలస్యంగా అందినట్లు సమాచారం.ఈ విషయమై పోస్టుమ్యాన్‌ను ప్రశ్నించగా, “ఒక్క నీకోసమే రావాలా.. నాకు ఇంక పనులు ఉండవా” అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఆధార్ కార్డు అందుకోవాలంటే రూ.50 చెల్లించాల్సిందేనని, పాన్ కార్డులను సమీపంలోని నెట్ సెంటర్ వద్ద ఉంచి అక్కడి ద్వారా డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. పంపిణీలో జాప్యంపై నిలదీయగా, ఆరోగ్యం బాగోలేక సెలవులో ఉన్నానని పోస్టుమ్యాన్ సమాధానం ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వ విధుల్లో ఉన్న వ్యక్తి సెలవులోకి వెళ్లే సమయంలో ప్రత్యామ్నాయ బాధ్యతలను అప్పగించడం తన కర్తవ్యమని ప్రజలు గుర్తుచేస్తున్నారు. ప్రజలకు అత్యవసరమైన పత్రాలు సకాలంలో అందక విద్యార్థులు, ఉద్యోగార్థులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సంబంధిత తపాలా శాఖ అధికారులు తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు




తీసుకోవాలని రామవరం ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ములుగు జిల్లా లో రెడ్‌క్రాస్ ప్రత్యేక మెంబర్‌షిప్ డ్రైవ్ ప్రారంభం

**-జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**

**తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మే 18 :**

తెలంగాణ రాష్ట్ర గవర్నర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ చైర్మన్ శివ్ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో ప్రత్యేక మెంబర్‌షిప్ డ్రైవ్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తన ఛాంబర్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 1 వ తేదీ నుండి మే , 31 వ తేదీ వరకు జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు, సేవా గుణం కలిగిన ప్రతి ఒక్కరూ రెడ్‌క్రాస్‌లో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రెడ్‌క్రాస్ సంస్థ ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ స్పెషల్ మెంబర్షిప్ డ్రైవ్ కొరకు డేటా కేంద్రాన్ని జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనములో ఏర్పాటు చేయడం జరిగిందని, సభ్యత్వ వివరాల కొరకు కోశాధికారి, స్పెషల్ డ్రైవ్ ఇన్చార్జి శిరుప సతీష్ కుమార్ ను 9948427050 నెంబర్ లో లేదా ప్రధాన కార్యదర్శి చుంచు రమేష్ ను 9394774644 లో సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి అల్లం రాజ్ కుమార్, బాసాని రామమూర్తి, మాడిశెట్టి దేవేందర్, ఎనగందుల శంకర్, గైని సతీష్ తదితరులు సభ్యత్వం స్వీకరించారు.



ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వైస్ ప్రెసిడెంట్ అడిషనల్ కలెక్టర్ సంపత్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు రమేష్, కోశాధికారి శిరుప సతీష్ కుమార్, పాలక మండలి సభ్యులు కొట్టె రాజి రెడ్డి, సభ్యులు ఏళ్ల మధుసూదన్, పిట్టల మధు, రెడ్ క్రాస్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నాటడంఎందుకు...!?...నరకడం ఎందుకు...!?







**తెలంగాణ పత్రిక మే 18 :**

వామ్మో చెట్లు లేకుండా బ్రతకడమా...! అది సాధ్యం కాదని సమస్త మానవాళి మనుగడకు చెట్లు జీవాధారం చెట్లు లేకుండా జీవనం కొనసాగడం అనేది జరగదు. ప్రజలు కట్టిన పన్నులతో చెట్లను నాటడం ఎందుకు...? పెంచి పెద్ద చెట్టైనాకా నరకడం ఎందుకు...? అధికారులు ప్రజా ధనమంతా వృధా చేస్తున్నట్లు పలు గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు. చెట్లను నరకడంపై తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం...

**-దుబ్బాక, మే18(తెలంగాణ పత్రిక):**

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని దుంపలపల్లి, పెద్దగుండవెల్లి, అప్పనపల్లి గ్రామ సమీపం వరకు హరిత హారంలో నాటిన మొక్కలను పెంచడం కోసం ఎంతో ప్రయాసపడి పెరిగిన చెట్లు నరికేశారు. ప్రజా ధనంతో మొక్కలు నాటడం ఎందుకు....?వృధా చేసి నరకడం ఎందుకు..? అని ప్రజలు బగ్గుమంటున్నారు.

**-నాటడంఒకరు..... నరకడంమరొకరు..?**

హరిత హారంలో రోడ్ల వెంబడి మొక్కలు నాటుతున్నారు ప్రతి సారి నరుకుతున్నారు. నాటినప్పుడు తెలవదా..? మొక్కలు వృక్షాలుగా మారుతాయని తెలియదా...? తెలిస్తే విద్యుత్ తీగల కింద ఎందుకు నాటడం ఎందుకని అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**-చెట్లను నరికితే బతికేది ఎలా?**

అనారోగ్యంతో హాస్పటల్ వెళ్తే ఆక్సిజన్ ను డబ్బులు పెట్టి కొనుక్కోవాల్సి వస్తున్నది. చెట్లను నాటి వాటిని సంరక్షించాలి. నాటడం నరకడమే అయితే మానవ మనుగడకు ముప్పనే చెప్పక తప్పదు. అడ్డుగా ఉన్నాయని నరికితే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

# సర్పంచ్ భర్త భూ కబ్జా బాగోతం పై మంత్రి,ఎస్పీకి బాధితురాలి ఫిర్యాదు

**-విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్న ఎస్పీ.**

**బుగ్గారం మండలం (తెలంగాణ పత్రిక) మే 18**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ సర్పంచ్ భర్త గట్టు గంగారం తన అధికారాన్ని అడ్డం పెట్టుకుని నిరుపేద వృద్ధురాలి భూమిని కబ్జా చేశాడని,అతనినుండి మా భూములు కాపాడి దొంగ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ సోమవారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కు ప్రజావాణిలో భాధితురాలు ముస్కె గంగవ్వ పిర్యాదు చేసింది.చిన్నాపూర్ పర్యటనకు వచ్చిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కలిసిన గంగవ్వ సర్పంచ్ భర్త,పెద్ద కొడుకు రాజేశం చేసిన మోసం పై ఫిర్యాదు చేసింది.చిన్నాపూర్ లో నివాసం ఉంటున్నా ముస్కె గంగవ్వ కు నలుగురు కొడుకులు. ఇంటి స్థలం 12 గుంటల భూమిని గంగవ్వ భర్త చెరి 3 గుంటలు రిజిస్ట్రేషన్ చేయగా ఇద్దరు రాజేశం, రాజయ్యలు ఇక్కడే ఇంటి నిర్మాణం చేసుకుని నివాసముంటున్నారు.మరో ఇద్దరు కొడుకులు లింగం, రాజలింగం రుద్రంగిలో స్థిరప డ్డారు. వారికి చెందిన 3 గుంటల చొప్పున మొత్తం 6 గుంటల ఇంటి స్థలాన్ని పెద్ద కుమారుడైన రాజేశంతో కుమ్మక్కయి పింఛన్ ఇప్పిస్తానని నమ్మించి బుగ్గారం తహసీల్దార్ ఆఫీసుకు తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. భూమిని తర్వాత సర్పంచ్ భర్త గట్టు గంగారం ఇంకొకరితో కలిసి అక్రమంగా డబ్బులు ఇవ్వకుండా సర్పంచ్ పేరున రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఈ విషయమై గంగారాం ఇంటికి వెళ్లి అడుగగా, నన్నే భేదిరించాడని గంగవ్వ బోరున విలపిస్తూ కన్నీటి పర్యాంతమయ్యారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరగాల్సిన రిజిస్ట్రేషన్‌ను నిబంధనలకు విరుద్ధంగా తహసీల్దార్ ఆఫీసులో సెల్ డీడ్ నం.7362/2017 ద్వారా చేయించుకున్నట్లు,ఆ తర్వాత భూమిని గడ్డం మహేష్‌కు, మహేష్ వెన్నెలకు విక్రయించారు. వరుసగా చేతులు మారిన ఆ భూమిలో ప్రస్తుతం గంగవ్వ నివాసం ఉంటున్నారు.ఆ 6 గుంటల భూమిలోనే గల ఇంటి నం.1-46కు ప్రతి ఏటా పంచాయతీకి ఇంటి పన్ను కడుతున్నాను.ఈసీ లో మా కొడుకుల పేర్లే ఉన్నాయి,అయినా మా భూమిని కాజేశారని గంగవ్వ కన్నీటి పర్యంతమయ్యారు. ఇటీవల తన స్థలానికి ప్రహరీ గోడ నిర్మిస్తుండగా వెన్నెల అడ్డుకుని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వివాదం ముదిరింది. దీంతో గంగవ్వ మంత్రి లక్ష్మణ్ కుమార్ ను ఆశ్రయించారు బుగ్గారం తహసీల్దార్ స్వయంగా డాక్యుమెంట్లు పరిశీలించి గంగవ్వ కొడుకులకే భూమి చెందేలా చూస్తానని చెప్పగా,



మంత్రి స్పందించి ఇది సివిల్ వివాదం, పోలీసులు జోక్యం చేసుకోవద్దని చెప్పినట్లు తెలిపింది.మంత్రి ఈ విషయంపై బుగ్గారం తహసీల్దార్ ను విచారణకు ఆదేశిశీచారు. భూమి విషయంలో విచారణ చేసి అక్రమణ రిజిస్ట్రేషన్ రద్దుచేసి,హద్దు ఏర్పాటు గంగవ్వ చేసుకోవాలని మంత్రి అధికారులకు చెప్పారని గంగమ్మ తెలిపారు.మంత్రి హామీ మేరకు సోమవారం ప్రహరీ గోడ పనులు మొదలు పెట్టగా వెన్నెలతో పాటు ఆమే కుటుంబ సభ్యులు అడ్డుకున్నారని తెలిపింది. దీంతో గంగవ్వ ప్రజావాణిలో జిల్లా ఎస్పీకి పిర్యాదు చేసింది. స్పందించిన ఎస్పీ అశోక్ కుమార్ అక్రమంగా రిజిస్ట్రేషన్ విషయమై విచారణ చేసి చీటింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకుంటానని చెప్పినట్లు గంగవ్వ తెలిపారు

# శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

**-మత పెద్దలతో ఏర్పాటు చేసిన పీస్ కమిటీ మీటింగ్లో**

**-డిఎస్పీ ఆదినారాయణ.**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 18**

శాంతియుత వాతావరణంలో పండుగలను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ అన్నారు.రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం కొత్తగూడెం 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాడవీ ఫంక్షన్ హాలు నందు పట్టణంలోని మతపెద్దలతో పీస్ కమిటీ మీటింగ్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలంతా పండుగలను మతసామరస్యంతో జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం ఏర్పడేలా చేయాలన్నారు. పండుగ ఏ మతానిది అయిన సామరస్యత చాలా మంచి సంబంధాలను పెంపొంది స్తుందన్నారు. రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావ రణంలో జరిగేలా మత పెద్దలు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని, ఎవరైనా గొడవలు సృష్టించేలా వ్యవహరిస్తే వెంటనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో కొత్తగూడెం పట్టణంలోని అన్ని మతాల పెద్దలు




అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పీస్ కమిటీ సమావేశంలో కొత్తగూడెం 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, 1టౌన్ సీఐ కరుణాకర్, 3టౌన్ సీఐ ఇంద్రాసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై నరోత్తం

**జహీరాబాద్ ప్రతినిధి మే 18 (తెలంగాణ పత్రిక )**



జహీరాబాద్ నియోజకవర్గం మొగుడంపల్లి మండలం ఖాంజమల్ పూర్ గ్రామ బి.ఆర్.ఎస్ నాయకులు ఇప్పెపల్లి రాములు భార్య అనారోగ్యంతో మరణించగా విషయం తెలిసి ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం ఈ రోజు గ్రామానికి వెల్లి పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్ర మంలో మాజీ మండల బి ఆర్.ఎస్.అధ్యక్షులు నారా యణ టి శివన్న చెంగల్ జైపాల్ నిరంజన్ రెడ్డి శ్రీని వాస్ సామెల్ తదితరులు ఉన్నారు.

# ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న టీజీఐడీసీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



**జహీరాబాద్ ప్రతినిధి మే 18(తెలంగాణ పత్రిక )**

బీదర్ జిల్లా బాగ్ధల్ ఆస్థాన ఖాద్రీయ గుల్జార్ ఉర్స్ షరీఫ్ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టీజీఐడీసీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ దర్గా ను సందర్శించి ప్రజలందరికీ శాంతి సౌభ్రాతృత్వం అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా ఉర్స్ ఉత్సవాల ఆధ్యాత్మిక వాతావరణం ఎంతో ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ అన్నారు ఉర్స్ షరీఫ్‌కు విచ్చేసిన భక్తులకు నిర్వాహకులు అందిస్తున్న సేవలను అభినందిస్తూ తెలిపారు కార్యక్రమంలో నాయకులు మహమ్మద్ అక్రమ్ యువజన కాంగ్రెస్ జహీరాబాద్ మండల్ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ సమీ బిజీ సందీప్ ఇఫ్తికార్ అంజత్ మహమ్మద్ ముదస్సిర్ మోబిన్ పలువురు మత పెద్దలు ప్రజాప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.

# ఎప్ సెట్ ఫలితాలలో కె.ఎల్.ఎన్ విద్యార్థుల విజయకేతనం



**మిర్యాలగూడ ప్రతినిధి//మే:(తెలంగాణ పత్రిక):-**

ఎప్ సెట్ ఫలితాలలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ చెందిన కె.ఎల్.ఎన్ విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. కళాశాలకు చెందిన ఆర్ అనిత 2658 ర్యాంక్ ఆర్ హాసిని 5667 ర్యాంక్ ఆస్మ తబుస్సం 6428 ర్యాంక్, కె మేఘన 6888 ర్యాంక్, సిహెచ్ మౌనిక 6990 ర్యాంక్, ఎన్ సిరి 8282 ర్యాంక్, ఎం మానస 9453 ర్యాంక్, సాధించారు విరు 10వేల లోపు సాధించారని ఇంకా 20 వేల లోపు 50 మంది విద్యార్థులు సాధించారని కరస్పాండెంట్ కిరణ్ కుమార్ తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ కిరణ్ కుమార్ డైరెక్టర్ డైరెక్టర్ నరేందర్ రెడ్డి టి హనుమంత రెడ్డి పి ఎల్ ఎన్ రెడ్డి అభినందించారు.

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) మే 18**



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పలు ఫిర్యాదులను పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై న్యాయపరంగా, పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలోకి వచ్చే సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, విచారణలో ఎటువంటి లోపం ఉండకూడదని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులను స్వీకరించి, క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించడం జరుగుతోందన్నారు.

## ఆశా వర్కర్లకు ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలి

**-ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు వినతిపత్రం అందజేసిన ఆశ వర్కర్స్**



మిర్యాలగూడ ప్రతినిధి//మే 18:(తెలంగాణ పత్రిక):-

ఆశా వర్కర్లకు ప్రతి నెల ఒకటవ తేదీన వేతనాలు ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని కోరాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిని సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. సోమవారం నాడు ఆశ వర్కర్లు సిఐటియు నాయకులు గౌతమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలవడం జరిగింది. ఈ సందర్భంగా గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాలు నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని, వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిని వారు వివరించారు. ఆశా వర్కర్ల సమస్యను పరిష్కరించడం కొరకు 2023 సెప్టెంబర్ 25వ తేదీ నుండి అక్టోబర్ 19 వరకు నిరవధిక నిరసన చేసిన సందర్భంగా ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. నాటినుండి నేటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని వారు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం అయినా వేతనాలు పెంచి 50 లక్షల ఇన్సూరెన్స్ 50000 మట్టి ఖర్చు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇతర హామీలు అమలు చేయాలని కోరారు. పి ఆర్ సి ఇంతవరకు ఇవ్వలేదని వాటిని ఇచ్చే ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. అదేవిధంగా ప్రతి ఆదివారం పండుగలకు సెలవు దినాలు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. వీటితోపాటు ఆశాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరారు. ఆశాలిచ్చిన సమస్యలను తాను ప్రభుత్వంతో చర్చించి వారి డిమాండ్లను పరిష్కరించే విధంగా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేలు కలిసిన వారిలో ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి వివిధ మండలాలకు చెందిన ఆశా వర్కర్ల సంఘం బాధ్యులు తాహెరా స్వర్ణ రమాదేవి జ్యోతి కళ సరిత హైమావతి అమీనా కవిత రాధిక విగ్నేశ్వరి లు ఉన్నారు.

## రైస్ మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష

**-హాజరైన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 18, తెలంగాణ పత్రిక

జిల్లాలోని రైస్ మిల్లర్లు, లారీల ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ధాన్యానికి అనుగుణంగా వాహనాలను సమకూర్చడం, ధాన్యం అన్ లోడింగ్ తదితర అంశాలపై జిల్లాలోని రైస్ మిల్లర్లు, లారీల ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా రైస్ మిల్లులు, గోదాముల్లో ధాన్యం అన్ లోడింగ్, కొనుగోలు కేంద్రాలకు వాహనాల తరలింపుపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. లారీల ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాల సంఖ్య మరింత పెంచాలని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణకు అనుగుణంగా వాహనాలు సమకూర్చాలని సూచించారు. రైస్ మిల్లర్లు తమ మిల్లుల్లో హమాలీల సంఖ్య పెంచాలని ఆదేశించారు. అన్ లోడింగ్ లో వేగం పెంచి.. వాహనాలను కొనుగోలు కేంద్రాలకు పంపాలని సూచించారు. సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీసీఎస్ఓ బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, పరిశ్రమల శాఖ జీఎం హనుమంతు, డీటీసీపీఓ అన్సార్, ట్రాన్స్పోర్ట్ అధికారి, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఫిర్యాదును చట్ట ప్రకారం పరిశీలిస్తాం

**-ప్రజావాణిలో వినతులు స్వీకరించిన మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 18 మే



జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుదారునితో స్వయంగా మాట్లాడి సమస్యల వివరాలు తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సీఐలు, ఎస్ఐలకు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని ఫిర్యాదులపై సంబంధిత ఎస్హెచ్వోలతో ఫోన్లో మాట్లాడి వేగంగా స్పందించాలని సూచించారు. ప్రజలకు న్యాయం చేయడంలో పోలీస్ శాఖ ఎప్పుడూ ముందుంటుందని ఎస్పీ తెలిపారు. మధ్యవర్తులు లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని సూచించారు. చట్ట ప్రకారం ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం అందిస్తామని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా అనేక సమస్యలు పరిష్కారమవుతున్నాయని, ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెరుగుతోందని తెలిపారు.

# పివికే5ఇంక్లైన్ గనిలో మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల సమావేశం








భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 18

సోమవారం న కొత్తగూడెం ఏరియాలోని పివికే5ఇంక్లైన్ నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం ఉదయం మొదటి షిఫ్ట్లోమధ్యాహ్నం రెండో షిఫ్ట్లో సమావేశం ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యులు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డా॥ బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఆదేశానుసారం సింగరేణి సంస్థలోని ఉద్యోగు లందరూ నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేస్తూ వినియోగదారులకు అందించేందుకు గాను ప్రతి ఒక్కరు మనకు నిర్దేశించిన లక్ష్యాన్ని రక్షణతో సమైఖ్యంగా, సమర్దవంతంగా, సక్రమంగా, నిజాయితీతో నిర్వహిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలనే దృక్పదంతో సింగరేణి మొత్తం 11 ఏరియాలలో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో బాగంగా మన కొత్తగూడెం ఏరియాకు సోమవారం కొత్తగూడెం ఏరియాలోని పివికే. 5ఇంక్లైన్ నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశంను ఏర్పాటు చేసినట్లుగా తెలియజేయడం జరిగింది. మరి ముఖ్యంగా పివికే. 5ఇంక్లైన్ నందు అత్యధిక గైర్హాజరు ఉంటుందని అందువలన గనికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని అందుకోవడంలో వెనుకంజలో ఉందని అందువలన గైర్హాజరు శాతాన్ని తగ్గించి ఉత్పత్తిని పెంచాలని తెలియజేయడం జరిగింది అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో గనిలో ఎటువంటి సీరియస్ యాక్సిడెంట్ లేకుండా ఉత్పత్తి సాధించినందుకు గని ఉద్యోగులందరకి మల్టీ కమిటీ టీం సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏజెంట్, పివికే.5 ఇంక్లైన్ మాట్లాడుతూ మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు, అలాగే వ్యయాన్ని తగ్గించుకొని ఉత్పత్తిని పెంచుటకు ఎంతగానో ఉప యోగపడుతుందని ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదాం సంస్థను ముందుకు తీసుకుపోదాం అని తెలియజేయడం జరిగింది. అనంతరం డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్ మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును అనగా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్ పివికే. 5ఇంక్లైన్ ఏజెంట్ రామ్ భరోస్ మహాతో డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు డిజిఎం(ఈ ఎం) ఐ.వి.ఎస్.బి లక్ష్మణమూర్తి అడిషనల్ మేనేజర్ (క్వాలిటీ) కే. సత్యనారాయణ రాజు పర్సనల్ మేనేజర్ ఎల్. తిరుపతి పద్మావతి గని మేనేజర్ ఎం.వి.ఎన్. శ్యాం ప్రసాద్ ఎస్.ఈ (ఐఈడి). కే.ఆర్.నాగభూషణం, గని రక్షణ అధికారి వై.వి.ఎస్.కే కిషోర్ బాబు, సంక్షేమ అధికారి షేక్. షకీల్ ఐఎన్టీయూసీ పిట్ సెక్రటరీ చిలక రాజయ్య ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ భుక్యా రమేష్ ఇతర ఉద్యోగులు, సూపర్వైజర్లు అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

# గోపాలమిత్రల.. పరిస్థితి దయనీయం










**-3 నెలలుగా అందని వేతనాలు**

**-ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు**

ముధోల్:18మే(తెలంగాణ పత్రిక)

పశు సంరక్షణలో గోపాల మిత్రుల పాత్ర ఎంతో కీలకమైందని గత 3 నెలలుగా జీతాలు అందక వీరి పరిస్థితి దయనీయంగా మారింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశుసంపద ప్రధాన భూమిక. రైతన్నది ప్రాణప్రదంగా పెంచుకునే మూగజీవాలకు ఏ చిన్న ఆపద వచ్చిన అర్ధరాత్రి అని కూడా చూడకుండా వైద్య సేవలు అందించే గోపాల మిత్రలు నేడు ఆకలి కేకలతో అలమటిస్తున్నారు. గత 3 నెలలుగా వీరికి అందాల్సిన వేతనాలు నిలిచిపోవడంతో కుటుంబం ధారణ భారమై తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పశుగ్రాసం నుంచి పశువైద్యం వరకు రైతులకు వెన్నంటి ఉండే వారి జీవితాలు మాత్రం చీకట్లో అలముకుంటున్నాయి. గోపాల మిత్రులు పొందుతున్న జీతాలు అరకొరగానే ఉండగా అది కూడా సక్రమంగా అందకపోవడం పై సర్వత్ర ఆందోళన వ్యక్తం అవుతుంది.

**-3 నెలలుగా అందని వేతనాలు**

నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో గోపాలమిత్ర రాత్రనక, పగలనకా సేవలు అందిస్తున్నారు. అయినప్పటికీ మూడు నెలల నుండి జీతాలు అందక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి నెలకు రూ.11050 వేతనాన్ని ప్రభుత్వం చెల్లిస్తుంది. పెరిగిన నిత్యవసర ధరల దృశ్య తక్కువ జీతాలకు కుటుంబాన్ని నెట్టుకు రావడం కొత్తిమీర సాముల మారింది. ఉదయం సూర్యోదయం కాకముందే క్షేత్రస్థాయిలోకి వెళ్లి వీరు. రాత్రి పెద్దయ్యే వరకు రైతుల అవసరాల నిమిత్తం అందుబాటులో అంటున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వేలాది మూగజీవాల ఆరోగ్యంలో కీలకం గోపాలమిత్ర పాత్రయే.

**-ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు**

ప్రభుత్వంతమను ఆదుకో వాలని గోపాల మిత్రల వేడుకుంటున్నారు. 3 నెలల జీతాలు, ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు నెల నెల జీతాలు అందించే విధంగా చూడాలి. ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాన్ని పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామాల్లో పశు సంపదలో గోపాల మిత్రులు అనుభవాన్ని పరిగణలోనికి తీసుకొని రెగ్యులర్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఆదుకో వాలని కోరారు.

**-మూడు నెలలుగా వేతనాలు రాలేదు : శ్రీధర్ (కుంటాల)**

మూడు నెలలుగా వేతనాలు రావడం లేదు. ఉదయం నుంచి గ్రామాల్లో తిరుగుతూ రైతులకు అందు బాటులో ఉండే మూగజీ వాలకు సేవలం దిస్తున్నాం. ప్రతినెల వేతనాలు వచ్చే విధంగా చూడాలి

**-వెట్టి చాకిరి చేస్తున్నాం : శివ కుమార్(ముధోల్)**

ప్రభుత్వం అందిస్తున్న చాలీచాలని వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్నాం. ఇచ్చే జీతాలు నెల నెల రాకపోతే కుటుంబ పోషణ భారంగా మారింది. ప్రభుత్వం వెంటనే జీతాలు విడుదల చేయాలి

**-ఉద్యోగ భద్రత కల్పించాలి :గణేష్ (బాసర)**

నియోజకవర్గ వ్యాప్తంగా గోపాల మిత్రుల సేవలు చేస్తున్నారు. ఉద్యోగ భద్రత కల్పించి నెల తప్పకుండా వేతనాలు చెల్లించాలి. కృత్రిమ గర్భదారణ చికిత్సకు టార్గెట్ లేకుండా చూడాలి.

## ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా స్పోర్ట్స్-యోగా, కార్యక్రమాలు నిర్వహణ

మాడుగులపల్లి//నల్గొండ//మే18:(తెలంగాణపత్రిక)





మాడుగులపల్లి మండల కేంద్రంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం "ప్రజా పాలన 90 రోజుల కార్యాచరణ ప్రణాళిక"లో భాగంగా నిర్వహించ బడుతున్న స్పోర్ట్స్ వీక్ కార్యక్రమాలు మాడుగుల పల్లి మండలం నందు ఈరోజు ఉదయం 6.30 నిమిషాలకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వంశీధర్ సమక్షంలో, ఫిట్ & యాక్టివ్ తెలంగాణ కార్యక్రమము నిర్వహిం చబడినది మండలం లోని టోల్గేట్ నుండి ఎంపీడీఓ కార్యాలయము వరకు రన్ చేయటం జరిగినది మరియు గ్రామ పంచాయతీ కార్యాలయము నందు యోగ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమ నందు మాడుగుల పల్లి ఎస్ఐ కృష్ణయ్య, ఎంపీవో సంగీత, మాడుగుల పల్లి గ్రామ సర్పంచ్ నరేష్, రెవిన్యూ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హత్య కేసులో సంచలన తీర్పు

-పది మంది నిందుతులకు యావజ్జీవకారాగార(జీవిత ఖైదు) శిక్ష.
-నేరం చేస్తే శిక్షలు తప్పవు,శిక్షలతోనే సమాజంలో మార్పు.
-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 18, తెలంగాణ పత్రిక

బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో నమోదైన హత్య కేసులో పది(10) మంది నిందుతులకు యావజ్జీవకారాగార (జీవితఖైదు) శిక్ష,ఒక్కొక్కరికి 6500/- రూపాయల జరిమాన విధించినట్లు సోమవారం రోజున సిరిసిల్ల జిల్లా ప్రధాననా యమూర్తి నీరజ కీలక తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్లను, కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అభినందించారు.

-కేసు వివరాలు...

బోయినపల్లి మండలం స్థంబంపల్లి గ్రామానికి చెందిన తునికి లక్ష్మీనారాయణకి ఇద్దరు కుమారులు చిన్న కుమారుడు అయినటువంటి మహేష్ అదే గ్రామానికి చెందిన బొంగానీ పరిశరాములు యొక్క కూతురు ఒకరికొకరు ప్రేమించుకున్నారు.ఇట్టి విషయం నచ్చని అమ్మాయి వాళ్ళ కుటుంబ సభ్యులు మరియు బంధువులు( పది మంది) కలిసి అబ్బాయి వల్ల ఇంటి మీదకి గొడవకి పోయి అబ్బాయి కుటుంబ సభ్యులను కట్టెలతో రాడ్ లతో మరియు చేతులతో కొట్టగా అబ్బాయి తండ్రి అయినటువంటి తునికి లక్ష్మీనారాయణకి బాగా గాయాలు అయ్యి చనిపోయాడు.ఇట్టి కేసులో మృతిని భార్య అయిన తునికి విజయ పిర్యాదు మేరకు బోయినపల్లి పోలీసులు కేసు నమోదు చేసి పది మంది నిందుతులను రిమాండ్ కి తరలించారు.అప్పటి వేములవాడ రూరల్ సీఐ నవీన్ కుమార్ గారు కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా,ఈకేసు విచారణ దశలో అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్,కోర్టు మానిటరింగ్ ఎస్సై రవీంద్ర నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సరేష్ కుమార్ , రాజేంద్ర ప్రసాద్ , కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్ లు కోర్టులో 20 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరపున గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదించారు.శాస్త్రీయ ఆధారాలు మరియు సాక్ష్యాలను పరిశీలించిన గౌరవ న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో 10 మంది నిందుతులకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి 6500/- రూపాయల జరిమానా విధించడం



జరిగింది.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకోలేరని, శిక్షల ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసులు మరియు ప్రాసిక్యూషన్ సమన్వయంతో వ్యూహాత్మకంగా న్యాయ విచారణ, న్యాయ నిరూపణ నిర్వహించి నిందితులకు తప్పనిసరిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటారని తెలిపారు.పై కేసుల్లో నిందితులకు శిక్ష పడటంలో కృషి చేసిన అదనపు ఎస్పీ చంద్రయ్య, పీపీలు పెంట శ్రీనివాస్, అప్పటి ,ప్రస్తుత సి.ఐ లు నవీన్ కుమార్, శ్రీనివాస్, సిఎంఎస్ ఎస్ఐ రవీందర్ నాయుడు, బోయినపల్లి ఎస్ ఐ రమాకాంత్,కోర్ట్ మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,కోర్టు కానిస్టేబుల్ సరేష్ , రాజేంద్ర ప్రసాద్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# జన జాతీయ గరిమా ఉత్సవం పోస్టర్ల ఆవిష్కరణ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 18, తెలంగాణ పత్రిక

గిరిజన మంత్రిత్వ శాఖ ప్రభుత్వం జన జాతీయ గరిమా ఉత్సవం 2026 (జన భాగధారి అభియాన్ ) కింద జిల్లాలోని వీర్నపల్లి మండలంలో మద్దిమల్ల, గర్జనపల్లి గ్రామాలను అలాగే రుద్రంగి మండలం మానాల గ్రామమును ఎంపిక చేశారు. ఈ పథకం ద్వారా అవగాహన కల్పించేందుకు ఈ నెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఆయా గ్రామాలగిరిజన ప్రజలు ఈ ప్రత్యేక క్యాంపులలో ఆధార్ కార్డ్, ఆయుష్మాన్ భారత్ కార్డ్, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి. కిసాన్ క్రెడిట్ కార్డ్, పీ ఎం జన ధన యోజన, అటవీ హక్కుల చట్టం పట్టా, రేషన్ కార్డ్, కుల ధ్రువ పత్రం, ఆరోగ్య సేవలు, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చేయడం ముఖ్య ఉద్దేశం.ఈ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జన జాతీయ గరిమా ఉత్సవం 2026 (జన భాగిదారి అభియాన్) ను పోస్టర్లను ఆవిష్కరించారు. వీర్నపల్లి మండలంలోని మద్దిమల్ల తండా, సీతారామ నాయక్ తండా, జవహర్ లాల్ నాయక్ తండా, రుద్రంగి మండలంలోని వీరుని తండా, అడ్డబోర్ తండా, దేగావాత్ తండా, గాయిదిగుట్ట తండా, రుష్టా నాయక తండా, సర్పంచ్ తండా, మానాల, బడి తండా, చింతామణి తండా లలోని గిరిజన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.



-ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పోస్టర్ల..

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా టూరిజం, హెరిటేజ్ అండ్ లాంగ్వేజ్ కల్చర్ పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ జి నగేష్, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసాచారి , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్, జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ తో కలిసి ఆవిష్కరించారు.

# జిల్లా స్థాయి ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక సభకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి





-సమన్వయంతో విజయవంతం చేయాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 18, తెలంగాణ పత్రిక

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఈ నెల 22వ తేదీన శుక్రవారం జిల్లా స్థాయి సభ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఈ నెల 22 వ తేదీన శుక్రవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో జిల్లాస్థాయి సభ నిర్వహణపై వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సోమవారం సమీక్షించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సభలో ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఆరు గ్యారంటీలు. వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలతో కరపత్రం రూపొందించాలని, దానిని కార్యక్రమంలో అందజేయాలని తెలిపారు.మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత, రైతులు, వివిధ పథకాల లబ్ధిదారులను ఆహ్వానించాలని ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సభలు తెలంగాణ రాష్ట్ర గీతం (జయ జయహే తెలంగాణ) స్వాగతోపన్యాసం, పరిచయం అలాగే సీఎం సందేశం వినిపించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న రకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి / షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల వివరాలు, సాధించిన విజయాలపై శాఖల ద్వారా సమాచారం ఇవ్వాలని, లబ్ధిదారుల పేర్లను చదవాలని, లబ్ధిదారుల అభిప్రాయాలు, అనుభవాలు చెప్పాలని తెలిపారు. ఇప్పటి దాకా అమలు చేస్తున్న వాటిపై చర్చించాలని, భవిష్యత్లో చేపట్టనున్న పనులపై తీర్మానాలు సిద్ధం చేయాలని ఆదేశించారు.వివిధ శాఖల ఆద్వర్యంలో స్టాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి.. వేడుకలు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రాజేందర్ రెడ్డి, కే ఎస్ బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ను సందర్శించిన... ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//మే 18:(తెలంగాణ పత్రిక):-

నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం లోని దామరచర్ల మండలం వీర్లపాలెంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ వై టి పి ఎస్ లో ఆదివారం మధ్యాహ్నం ప్లాంట్లోని యూనిట్-3లో టర్బైన్ డ్రైవెన్ బాయిలర్ ఫీడ్ పంప్ వద్ద లూబ్రికేషన్ ఆయిల్ లీక్ కావడం వల్ల మంటలు చెలరేగి అగ్నిప్రమాదం జరిగింది. కాగా సోమవారం మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అధికారులతో కలిసి ప్రమాదం జరిగిన యూనిట్ సందర్శించి, ప్రమాదం జరిగిన పరిస్థితిని సమీక్షించారు. ఈ ప్రమాదంలో కంట్రోల్ కేబుల్స్, వాల్వ్లు దెబ్బతిన్నప్పటికీ, ప్రధాన యంత్రాలకు ఎలాంటి నష్టం జరగలేదు అని అన్నారు. అలాగే ఎవరికీ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలియజేసారు. కంట్రోల్ రూమ్ కి వెళ్లి ప్రమాదం జరిగిన సీసీ టీవీ విజువల్స్ పరిశీలించారు. అతిత్వరలో నూతన కంట్రోల్ కేబుల్స్, వాల్వ్లు అమర్చి. తిరిగి ప్రారంభింస్తాము అని తెలియజేసారు. అయన వెంట అధికారులు, ఉద్యోగులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

-సిపిఎం మండల కార్యదర్శి గౌరీ



వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 18 (తెలంగాణ పత్రిక):

పెరిగిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి గౌరీ డిమాండ్ చేశారు. ధరలను తక్షణమే తగ్గించాలని మండల కమిటీ అమాలి కార్మికులతో కలిసి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం రాస్తారోకోచ్చేసి కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలను పెంచుతూ పేద మధ్యతరగతి ప్రజల పై అధిక భారం మోక్తుందని ఆగ్రామ్ వ్యక్తం చేశారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ పెరగడంతో నిత్యవసర సరుకుల ధరలు పెరిగి రవాణా చార్జీలు కూడా పెరుగుతాయని పేద మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం బడా కార్పొరేట్లకు అనేక రాయితీలు ఇస్తూ పేద మధ్యతరగతి ప్రజల నడ్డి వీర్చే నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ముగియగానే కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరను రూ 993 పెంచడంతో వాణిజ్య సిలిండర్ ధర రూ 3 వేల 100 లకు చేరిందని గృహ అవసరాల సిలిండర్పై రూ 50 రూపాయలు పెంచుతూ లీటర్ పెట్రోల్ డీజిల్ పై మూడు రూపాయలు పెంచడం దారుణం అన్నారు. అసలే నిత్యవసర సరుకులు ధరలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ గ్యాస్ ధరలతో ప్రజలపై మూల్గే నక్కపై తాటికాయ పడ్డ చందనంగా ఉందని కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వెంకటి సాయిలు అశోక్ బాబు నర్సింలు బాబు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఇబ్బందులపై జిల్లా కలెక్టర్ సత్వర స్పందన

-ఇద్దరికి తక్షణమే బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు అందజేత



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 18, తెలంగాణ పత్రిక

ఇద్దరు దివ్యాంగుల ఇబ్బందులను చూసి చలించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సత్వరం స్పందించారు. వారి సమస్యకు పరిష్కారం చూపారు.కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఉప్పుల శ్రీనివాస్, ముస్తాబాద్ మండలం గూడెం కొమిరే పరశురాములు అనే దివ్యాంగులు సోమవారం ఐడీఓసీకి పని నిమిత్తం వచ్చారు. వారిని చూసిన జిల్లా కలెక్టర్ ఎక్కడి నుంచి వచ్చారు? ఏ సమస్యపై వచ్చారో అడిగి తెలుసుకున్నారు.తాము పనులపై బయటికి వెళ్లేందుకు, పనులు చేసుకునేందుకు ఇబ్బంది పడుతున్నారని గుర్తించి తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వారికి బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు అందజేయాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజంను ఆదేశించారు. వారి ఇద్దరికి వెంటనే బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు, హెల్మెట్ జిల్లా కలెక్టర్ అందజేశారు. తమ సమస్య, ఇబ్బందులను అర్థం చేసుకొని మానవతా దృక్పథంతో బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిళ్లు అందజేసిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాలుగు దశాబ్దాల కిందటి ధ్వజస్తంభం గుర్తింపు

-16 వ శతాబ్దం నాటి హనుమాన్ విగ్రహాన్ని గుర్తించిన కొలిపాక శ్రీనివాస్

నంగునూరు, మే 18(తెలంగాణ పత్రిక):



సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్ లో'పాటి మీది హనుమాన్ విగ్రహం వద్ద నాలుగు శతాబ్దాల కిందటి ధ్వజ స్తంభంతో పాటు, అప్పటి హనుమాన్ విగ్రహాన్ని గుర్తించారు. నంగునూరుకు చెందిన ఔత్సాహిక చరిత్రకారుడు, కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు కొలిపాక శ్రీనివాస్ ఆదివారం వీటిని గుర్తించారు. మగ్దుంపూర్ లోని పాటి మీద పై కప్పు లేకుండా ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహాన్ని పరిశీలించి 16వ శతాబ్దానికి చెందని గుర్తించారు. నాలుగు దశాబ్దాల కిందటి ధ్వజస్తంభాన్నీ కనుగొన్నారు. పూర్వం గ్రామం పాత కుంట వద్ద ఉన్నప్పుడు ఇళ్ల మధ్య ఈ విగ్రహాన్ని చెక్కారని పేర్కొన్నారు. ఈ హనుమాన్ విగ్రహం 16వ శతాబ్దం నాటిదని చెప్పారు. హనుమాన్ తల పైన శంకు, చక్రాలు ఉన్నాయన్నారు. ఇది గతంలో రాంపూర్ గ్రామంలో కనిపించిన హనుమాన్ విగ్రహాన్ని పోలి ఉందన్నారు. ఈ విగ్రహానికి కొద్ది దూరంలో రాయితో చేసిన ధ్వజ స్తంభం పడిపోయి ఉందన్నారు. ధ్వజ స్తంభం కింది భాగాన స్తంభాన్ని నిలపడానికి చిన్న రంధ్రం ఉందనీ తెలిపారు. ఈ స్థంభం 15 లేదా16వ శతాబ్దం నాటిది అయి ఉంటుందన్నారు.

## మే 18 నుండి 23 వరకు పర్యాటక వారోత్సవాలు

**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**




మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 18 మే

ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేత్రూత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యక్రమాల నేపథ్యంలో పర్యాటకశాఖ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం కలెక్టరెట్ లోని ప్రధాన సమావేశ హాల్ లో 99 రోజుల కార్యచరణ ప్రణాళికను, యువ టూరిజం క్లబ్స్ కార్యచరణ పైన రూపొందించిన పోస్టర్ ని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ 'ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మే 18 నుండి 23 వరకు పర్యాటక వారోత్సవాలను (Tourism Week) నిర్వహిస్తోందన్నారు ఈ వారోత్సవాల లో భాగంగా తెలంగాణ సంస్కృతి, చారిత్రక వారసత్వం, పర్యాటక ప్రాంతాలను ప్రపంచానికి చాటిచెప్పే లక్ష్యంగా కొనసాగుతాయన్నారు ఈ ఆరు రోజుల పాటు జిల్లా లోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాల వద్ద హెరిటేజ్ వాక్‌లు, స్వచ్ఛత కార్యక్రమాలు, సెమినార్లు, నిర్వహించనున్నారన్నారు పాఠశాలలో, కళాశాలలో పర్యాటక అవగాహన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే విధంగా యువ టూరిజం క్లబ్స్ ఏర్పాటు,పర్యాటక అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులను జూనియర్ టూరిజం అంబాసిడర్లుగా నామినేట్ చేసి వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ , అంబదాస్ రాజేశ్వర్ జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ విద్యార్థి నేత కంచర్ల రవి గౌడ్ అస్వస్థత

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 18, తెలంగాణ పత్రిక





రాజన్న సిరిసిల్ల జిల్లాలో సోమవారం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ అకస్మాత్తుగా అస్వస్థతకు గురై అక్కడికక్కడే కిందపడిపోయారు. దీంతో ధర్నా ప్రాంగణంలో కొంతసేపు ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. కార్యక్రమంలో పాల్గొంటున్న సమయంలో రవి గౌడ్ ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించడంతో ఆయన స్పృహ తప్పి నేలపై పడిపోయినట్లు అక్కడి నాయకులు తెలిపారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు మరియు పార్టీ నాయకులు ఆయనను సమీప హాస్పిటల్‌కు తరలించారు. ఆస్పత్రిలో వైద్యులు తక్షణ చికిత్స అందించగా ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఈ ఘటన విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి హాస్పిటల్‌కు చేరుకుని రవి గౌడ్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పలువురు యూత్ నాయకులు, విద్యార్థి నాయకులు, పార్టీ కార్యకర్తలు కూడా ఆస్పత్రికి చేరుకుని ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రవి గౌడ్ త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా ఉద్యమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యకర్తలు ఆయన ఆరోగ్యం మెరుగుపడాలని ప్రార్థనలు చేశారు.

## పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**-వంగ రాజేశ్వర రెడ్డి, యువ పారిశ్రామిక వేత్త**

**-పెద్దమ్మ ఆలయ అభివృద్ధికి రూ.50 వేల విరాళం**

నంగునూరు, మే 18(తెలంగాణ పత్రిక):



పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని యువ పారిశ్రామిక వేత్త వంగ రాజేశ్వర రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామంలో నిర్వహించిన పెద్దమ్మ, పెద్దిరాజు కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధల నడుమ నిర్వహించారు. ఈ మహోత్సవానికి వంగ రాజేశ్వర్ రెడ్డి సోమవారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ అభివృద్ధి కోసం రూ.50 వేల రూపాయలు విరాళాన్ని అందించి సేవాభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ దేవతల తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని చెప్పారు. గ్రామ దేవత ఆలయాల అభివృద్ధి ప్రతి భక్తుడి బాధ్యత అన్నారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందేందుకు ఇలాంటి మహోత్సవాలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేసిన భక్తులు, ముదిరాజ్ సంఘ సభ్యులు , యువకులు, మహిళలు, గ్రామ ప్రజలను అభినందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# కుమ్మరుల హక్కుల సాధనకు రాష్ట్ర స్థాయి సమావేశం విజయవంతం







**-రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు మల్లెల ఉషారాణికి ఆత్మీయ సన్మానం**

సికింద్రాబాద్, మే 17 ( తెలంగాణ పత్రిక):

రాష్ట్రంలో కుమ్మరుల సంక్షేమం, హక్కుల సాధన, భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమావేశం ఘనంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో కుమ్మర ప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశం నిర్వహణలో కీలక పాత్ర పోషించిన రాష్ట్ర కుమ్మర రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు మల్లెల ఉషారాణిని సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఆమె సేవలను కొనియాడారు. మహిళా సంఘాలను బలోపేతం చేయడంలో, కుమ్మర మహిళల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ఉషారాణి చేస్తున్న కృషి అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. సమావేశంలో కుమ్మరుల ఆర్థికాభివృద్ధి, మట్టి పాత్రల పరిశ్రమకు ప్రభుత్వ ప్రోత్సాహం, ఆధునిక యంత్రాల పంపిణీ, మట్టి సరఫరా సమస్యలు, మార్కెటింగ్ సౌకర్యాలు, ఉపాధి అవకాశాల విస్తరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రతి కుమ్మరి కుటుంబానికి ప్రభుత్వ పరంగా ప్రత్యేక సహాయ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే టీ-జీ నుండి టీ-పీ జాబితాలోకి మార్పు, కుమ్మరులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, మట్టి తవ్వకాల అనుమతుల సమస్యలు, బ్యాంకు రుణాల మంజూరు వంటి అంశాలపై తీర్మానాలు చేశారు. యువతకు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి సంప్రదాయ వృత్తిని ఆధునిక సాంకేతికతతో అనుసంధానం చేయాల్సిన అవసరాన్ని నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు, మహిళా విభాగ నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు, వివిధ జిల్లాల ప్రతినిధులు, యువజన నాయకులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఐక్యతతో ముందుకు సాగి కుమ్మరుల హక్కుల సాధన కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఎస్ఐహెచ్ఎంలో ఘనంగా పర్యాటక వారోత్సవాలు







**-రూ 5 కోట్లతో కళాశాల బలోపేతానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటన**

జహీరాబాద్ ప్రతినిధి మే 18 (తెలంగాణ పత్రిక )

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా కోహీర్ మండలంలోని కవేలి చౌరస్తా వద్ద గల స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ (ఎస్ఐహెచ్ఎం) సంస్థలో పర్యాటక వారోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభ మయ్యాయి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ వారోత్సవాలను లాంఛనంగా ప్రారం భించారు ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి ఎమ్మెల్సీ అంజిరెడ్డి జహీరాబాద్ ఇంచార్జి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో సంస్థలో నూతనంగా ప్రవేశపెట్టిన బేకరీ కన్ఫెక్షనరీ కోర్సులను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు వీటితో పాటు నిథమ్ విద్యా సంవత్సరానికి సంబంధించిన బీబీఏ ఎంబీఏ కోర్సుల అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించడంతో పాటు పర్యాటక శాఖ రూపొందించిన టూరిస్ట్ గైడ్ పోస్టర్‌ను ప్రజాప్రతినిధులుఅధికారులతో కలిసి ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విచ్చేసిన మంత్రి వర్యులు గౌల జూపల్లి కృష్ణారావుని సన్మానించిన రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా నిరుపయోగంగా ఉన్న ఎస్ఐహెచ్ఎం సంస్థను పునః ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు ఈ సంస్థను కార్పొరేట్ స్థాయిలో బలోపేతం చేసేందుకు రూ 5 కోట్లు మంజూరు చేయనున్నట్లు మంత్రి కీలక ప్రకటన చేశారు గ్రామీణ ప్రాంత యువతీ యువకుల్లో వృత్తిపరమైన నైపుణ్యాలు పెంపొందించి వారి కాళ్లపై వారు నిలబడేలా చేయాలనే ఉద్దేశంతో దశాబ్దాల క్రితం ఈ సంస్థను ఏర్పాటు చేశారని గుర్తుచేశారు గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు ఎస్ఐహెచ్ఎంలో చేరిన పేద విద్యార్థులకు ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు వారికి స్టైఫండ్ అందించే దిశగా ప్రభుత్వం తగిన కృషి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారిన ఈ యుగంలో ప్రైవేట్ రంగంలో పుష్కలంగా ఉపాధి అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు యువత ఈ అవకాశాలను అందుకో వడానికి పర్యాటక ఆతిథ్య హాస్పిటాలిటీ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు విద్యార్థులు కేవలం కోర్సులకే పరిమితం కాకుండా భాషా నైపుణ్యాలను పెంపొందిం చుకోవాలని విదేశీ భాషలను కూడా నేర్చుకో వాలన్నారు పిల్లల ఉపాధి కోర్సుల విషయంలో తల్లిదండ్రులు కూడా వారిని ప్రోత్సహించాలని కోరారు ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ వాణిప్రసాద్ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఎస్పీ పరితోష్ పంకజ్ నిథమ్ డైరెక్టర్ వెంకట రమణ ఆత్మకమిటి చైర్మన్ రాంలింగా రెడ్డి సిడిసి చైర్మన్ ముబీన్ జహీరాబాద్ కోహీర్ మున్సిపల్ చైర్మన్లు యునూస్ అశోక్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి





**-ఐడీఓసీతో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో నిర్వహణ**

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-ప్రజావాణికి 208 దరఖాస్తుల రాక**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 18, తెలంగాణ పత్రిక

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తోపాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలలోనూ ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 208 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 18, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ఆవరణంలో సోమవారం రోజు సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు, యాచకులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు పిల్లీ బాబురావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గట్టు ఖామిత మొదటి పుట్టినరోజు జ్ఞాపకార్థంగా ఆమె తల్లిదండ్రులు గట్టు మనుష, శ్రీకాంత్ సహకారంతో ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. సమాజ సేవలో భాగంగా భక్తులకు, అవసరమైన వారికి ఆహారం అందించడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన దాతకు, సేవా కార్యక్రమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి దూలం భూమేష్ గౌడ్, ఎద్దండి రాజు, మల్కాపురం ప్రశాంత్ గౌడ్, వేముల సతీష్, గొంటి నవీన్, ఒగ్గు మహేష్, గాజర్ల రాకేష్ తదితరులు



పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ధాన్యానికి అనుగుణంగా లారీల సంఖ్య పెంచాలి

**-రైస్ మిల్లులు, గోదాముల్లో అన్ లోడింగ్ వేగంగా చేయాలి**

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 18, తెలంగాణ పత్రిక

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి అనుగుణంగా లారీల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం, వాహనాల ద్వారా ధాన్యం తరలింపు, హమాలీల సంఖ్య పెంపు, అన్ లోడింగ్ చేయడం, రైతులకు ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై సోమవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి పౌర సరఫరాల, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, రవాణా, మెప్మా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రతి రోజు ఉదయం 08.00 గంటలకు జిల్లా కలెక్టర్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్నారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తూకం వేయడం, తూకం వేసిన ధాన్యాన్ని మిల్లులకు, గోదాములకు తరలించడంపై అధికారులు దృష్టి సారించి, క్షేత్ర స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోళ్ళ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుంచి తూకం వేసిన ధాన్యం బస్తాలను తరలించేందుకు సరిపడా వాహనాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో డిమాండ్ కు అనుగుణంగా వాహనాలు సమకూర్చాలని



సూచించారు. రైస్ మిల్లులు, అపరల్ పార్క్ లో ధాన్యం అన్ లోడింగ్ చేయడం కోసం హమాలీల కొరత లేకుండా చూడాలని, డిమాండ్ కు అనుగుణంగా పెంచి, ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. హమాలీలకు భోజనం, వైద్య సేవలు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లుల వద్ద కేటాయించిన రెవెన్యూ, ఇతర శాఖల సిబ్బంది సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలని, క్షేత్ర స్థాయిలో ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ఆరోగ్యం.. ఫిట్నెస్ పై అవగాహన కల్పించేందుకు 2కే రన్









**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 18, తెలంగాణ పత్రిక

విద్యార్థులు, యువతలో ఆరోగ్యం.. ఫిట్నెస్ పై అవగాహన కల్పించేందుకు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా యువజన క్రీడా వారోత్సవాల్లో 2కే రన్ నిర్వహించామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 18వ తేదీనుంచి ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు 2కే రన్ జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించగా, ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. జెండా ఊపి 2 కే రన్ ప్రారంభించి.. అంబేద్కర్ విగ్రహం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో అరైవ్.. అలైవ్ లో భాగంగా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కల్పించామని డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు. చైల్డ్ సేఫ్టీ వీక్ కింద మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని, పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని, డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ఈ నెల 19 వ తేదీన జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కెరీర్ ఓ నైపుణ్యాభివృద్ధి నిర్వహించి, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, కెరీర్ మార్గదర్శకత్వంపై యువతకు అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 21వ తేదీన సిరిసిల్లలోని మినీ స్టేడియంలో క్రీడా దినోత్సవంలో భాగంగా కబడ్డీ, వాలీబాల్, కరాటే, షటిల్బ్యాడ్మింటన్ వంటి పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 22వ జిల్లా స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.అదే రోజు ఉదయం వేములవాడ పరిధిలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయం, హరిత హోటల్ సమీపంలోని పరిసరాలలో స్వచ్ఛ తెలంగాణ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. అదే రోజు సాయంత్రం సిరిసిల్ల కొత్త చెరువు వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీన సిరిసిల్ల బైపాస్ రోడ్డులోని కె కన్వెన్షన్ హాల్లో ఉదయం 9 గంటల నుంచి ఉద్యోగ సాధన పేరుతో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో నిర్వహించే ప్రతి కార్యక్రమంలో యువత, కిశోర బాల బాలికలు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, డీవైఎస్ఓ రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కష్టాలను తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-చీకటాయిపాలెం ఐకెపి సెంటర్లో గన్ని బస్తాల కొరత లేదు..**

**-టిఆర్ఎస్ నాయకులారా ఇకనైనా అసత్యపు ప్రచారాలు మానుకోండి..**

**-గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి, పొడకంటి సరస్వతి శేఖర్.**

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య





రైతుల కష్టాలను తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని చీకటాయపాలెం గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ చిదురాల కృష్ణమూర్తి,పొడకంటి సరస్వతి శేఖర్ లు అన్నారు. చీకటాయిపాలెం గ్రామంలో గత రెండు రోజులుగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఐకెపి సెంటర్ నిర్వహణపై చేస్తున్న అసత్యపు ఆరోపణలపై గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ స్పందిస్తూ... సోమవారం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేయడం జరిగింది. అనంతరం వారు సం యుక్తంగా మాట్లాడుతూ. గ్రామంలోని కొనుగోలు సెంటర్లో గన్ని బస్తాల కొరత లేదని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కావాలనే రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి లా ఆదేశానుసారం తొర్రూర్ మండలంలో మన గ్రామానికి అధికంగా లారీలు రావడం మూలంగా పదివేల బస్తాలు కాంటాలు నిర్వహించి మిల్లులకు తరలించడం జరిగింది. మిల్లులోకి తరలించిన అన్ని బస్తాలలో ఏ ఒక్క రైతుకు కూడా కట్టింగ్ లేకుండా అన్లోడ్ జరిగిందని అన్నారు.రెండు రోజుల క్రితమే మరల పదివేల గన్ని బస్తాలు అందుబాటులోకి తేవడం జరిగింది. వీటిని కూడా సీరియల్ ప్రకారమే కాంటాలు నిర్వహించి ధాన్యాన్ని మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సెంటర్ ఇన్చార్జికి సూచించినట్లు తెలిపారు. అంతేకాకుండా సీరియల్ ప్రకారమే కొంతమంది రైతులకు సర్పంచ్ తానే దగ్గరుండి ఏ గొడవలు లేకుండా గన్ని సంచులు ఇప్పియడం జరిగింది. కావాలనే టీఆర్ఎస్ పార్టీ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని,ప్రతి విషయాన్ని పార్టీ పరంగా చూడకుండా గ్రామ అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉండాలని అన్నారు. అనంతరం గ్రామ పార్టీ అధ్యక్షుడు బూరుగుల దస్తగిరి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో సెంటర్లలోకి ఒక్క లారీ కూడా రాలేని సందర్భంలో రైతుల సొంతంగా ట్రాక్టర్లు మాట్లాడుకుని మిల్లులోకి వెళ్తే, మిల్లర్లు ఒక ట్రాక్టర్ కి పది నుంచి 20 బస్తాలు కటింగ్ అవుతున్నాయని రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్న ఆరోజు కనీసం రైతుల పక్షంలో ఒక్క టిఆర్ఎస్ నాయకులు కూడా మాట్లాడలేదు కానీ ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రతి సెంటర్ కి ప్రభుత్వమే లారీలను పంపిస్తున్న, లారీలు రావట్లేదని అబద్ధపు మాటలు మాట్లాడడం, గన్ని బస్తాలు ఉన్న లేవని చెప్పడం రైతులు ప్రజలు గమనిస్తున్నారని, ఇప్పటికైనా ఈ చిల్లర రాజకీయాలు మానుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిన్నాల వేణు, వార్డు సభ్యులు వేల్పుగొండ వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లె దయాకర్, వేల్పుగొండ చిన్న వెంకన్న,తండు యాకయ్య,సింగం దామోదర్, వేల్పుగొండ ఉప్పలయ్య, కొండ లింగయ్య, రైతులు కొండ కొమురయ్య,కొండ శ్రీశైలం, బూర్గుల దేవదానం, జీడిగంటి సోమయ్య, వేల్పుగొండ వెంకట్నర్సు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఆదర్శ ఐక్యరాజ్య సమితిలో సిద్దిపేట విద్యార్థుల ప్రతిభ

**-ఐదు బహుమతులు పొందిన విద్యార్థులు**



నంగునూరు, మే 18(తెలంగాణ పత్రిక):

రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఆదర్శ ఐక్యరాజ్య సమితిలో సిద్ధిపేట జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మొత్తం 24 విభాగాల్లో ఐదు విభాగాల్లో సిద్ధిపేట జిల్లా విద్యార్థులు బహుమతులు పొందడం విశేషం. పాఠశాల విద్యాశాఖ, తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ టీజీఐఆర్డీలో పీఎం శ్రీ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో న మోడల్ యునైటెడ్ నేషన్స్ (ఐక్యరాజ్యసమితి) నమూనా సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో సిద్ధిపేట జిల్లాకు చెందిన విద్యార్థులు ఐదు బహుమతులు పొందారు. గత మార్చి నెలలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో ప్రతి జిల్లా నుండి 11 మంది విద్యార్థుల చొప్పున ఈ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్నారు. మొత్తం 23 జిల్లాల నుండి ప్రతి జిల్లాకు 11 మంది విద్యార్థుల చొప్పున ఈ పోటీలలో పాల్గొన్నారు. పలు అంతర్జాతీయ అంశాలపై విద్యార్థులు వివిధ బృందాలుగా విడిపోయి ప్రసంగించారు. ఒక్కొక్క విద్యార్థి ఒక్కొక్క దేశం పేరుతో ఈ పోటీలలో పాల్గొన్నారు. బహుమతులు పొందిన సిద్ధిపేట జిల్లాకు చెందిన ఇబ్రహీం నగర్ టీజీఎంఎస్ కు చెందిన ధనుజ, ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు అంజలి, ఆనంది ఇర్కోడ్ టీజీఎంఎస్ కు చెందిన యశోవర్ధన్ లు నిరాయుధీకరణ మరియు అంతర్జాతీయ భద్రతా కమిటీ విభాగంలో, ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మాన్వి అంతర్జాతీయ ప్రెస్ విభాగంలో బహుమతులు పొందారు. ఈ కార్యక్రమానికి సమగ్ర శిక్ష అసిస్టెంట్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ రాధారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఫోరం అధ్యక్షులు గడ్డమీది రథంగపాణి రెడ్డి సమన్వయం చేశారు. సిద్దిపేట జిల్లా విద్యార్థులకు గైడ్ టీచర్ గా ఎండి అష్రఫ్ అహ్మద్ వ్యవహరించారు. సిద్ధిపేట జిల్లా విద్యార్థులు బహుమతులు పొందడం పట్ల జిల్లా సాంఘిక శాస్త్ర పోరం అధ్యక్షులు మామిడి పూర్ణచందర్ రావు, గౌరవ అధ్యక్షులు మామిళ్ల లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి వీరభత్తిని చంద్రమౌళి, జిల్లా ఆర్థిక కార్యదర్శి వై రాంగోపాల్ రెడ్డి, జిల్లా ఫోరం సభ్యురాలు నీరజ హర్షం వ్యక్తం చేశారు.

# ఉద్యమాలతోనే న్యాయ కళాశాల ఏర్పాటు సాధ్యం- జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



వాజేడు తెలంగాణ పత్రిక మే 18.

వాజేడులో మే 24 న జరగబోయే మహా గర్జన సదస్సును ఆదివాసి యువత తరలి రావాలని పిలుపు. ఉద్యమాలతోనే భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు కలలు సాధ్యమవుతాయని గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనం సాయి అన్నారు.వాజేడు మండలం ఆదివాసి గూడాలైన,చింతూరు, గెర్రగూడెం, పేరూరు చెరుకూరు పర్యటించిన రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి,మోరుమూరు గ్రామంలో సమావేశమై,ఈ సంధర్భంగా మాట్లాడుతూ. ఉద్యమాలతోనే భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు జరుగుతుందని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులను అమాయకులుగా తీర్చిదిద్దుతు, విద్యారంగంలో అణగదొక్కే ప్రయత్నాలు ఈ రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని, దీనికి నిదర్శనంగా భద్రాచలం నియోజకవర్గం లో ఎలాంటి ఇనిస్ట్యూట్,యూనివర్సిటీ లేక ఆదివాసులు విద్యా రంగంలో వెనకబాటుతనాన్ని ఇంకా వదలటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివాసుల అమాయకత్వానికి గుర్తించి భారత రాజ్యాంగం 5వ షెడ్యూల్లో ప్రాంతంలో ఆదివాసుల కంటూ ఒక ప్రత్యేక చట్టాలను పొందుపరిచినప్పటికీ, ఈ రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి చట్టాలను తెలుసుకొనివ్వకుండా వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కేస్తూ ఏజెన్సీ సంపదనంతా గిరిజనేతరులు దోచుకు తింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ చట్టాలు పూర్తిస్థాయిలో అమలు జరగాలంటే ఆదివాసులకు భద్రాచలం కేంద్రంగా నాయకళాశాల ఏర్పాటు చేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసి జీవన విధానం మెరుగుపడాలంటే భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ,మే 24న వాజేడు మండలంలో జరగబోయే గోండ్వాన న్యాయ కళాశాల సాధన సదస్సుకి ఆదివాసి,యువతి,యువకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎస్పి ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్, ఆదివాసీ నాయకులు బోదేబోయిన సురేష్,పద్దం సుధాకర్,మడకం తిరుపతి,రాజు,కారం రాజబాబు, పర్షిక మోహనరావు,ఆదివాసి మహిళలు పాల్గొన్నారు.

## అక్రమ చెట్ల నరికివేతపై చర్యలు తీసుకోవాలి

-అటవీశాఖ అధికారికి ఆర్‌జీవిన్ హ్యూమన్ రైట్స్ వినతిపత్రం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 18, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలో ఆర్‌జీవిన్ హ్యూమన్ రైట్స్ సభ్యులు పర్యటించి అటవీశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పెద్ద పెద్ద వృక్షాలను ఎలాంటి అనుమతులు లేకుండా నరికి వేస్తున్నారని ఆరోపించారు. దళారులు అక్రమంగా చెట్లను నరికివేసి పెట్టుబడులు లేకుండానే భారీగా సొమ్ము చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై అటవీశాఖ అధికారులు పట్టించుకోకుండా చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తంగళ్ళపల్లి మండలంలో ప్రకృతిని జోరుగా నేలమట్టం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుతం 40 నుంచి 50 డిగ్రీల వరకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు చెట్ల నరికివేత కూడా ప్రధాన కారణమని తెలిపారు. భవిష్యత్ తరాలకు ఇది ఒక హెచ్చరిక అని, రానున్న రోజుల్లో చెట్లు లేకపోతే ఇతర దేశాల్లోలాగే ఆక్సిజన్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాల్సిన పరిస్థితులు తలెత్తవచ్చని హెచ్చరించారు.ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, ప్రజలపై సమానంగా ఉందని ఆర్‌జీవిన్ ఉమెన్ రైట్స్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. అక్రమ చెట్ల నరికివేతపై వెంటనే చర్యలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ డి. మహిపాల్, వేములవాడ ఇంచార్జ్ రామకృష్ణ, కొనరావుపేట ఇంచార్జ్ మురళి, సభ్యులు పి. రామకృష్ణ, బి. శ్రీనివాస్, సిరిసిల్ల ఇంచార్జ్ పంజా బాలరాజు పాల్గొన్నారు.

## వలకు చిక్కిన భారీ చేపలు



నంగునూరు, మే 18(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామ చెరువులో మత్స్యకారుల వలకు రెండు భారీ బంగారపు వర్ణపు 'గ్యాస్ కట్' చేపలు చిక్కాయి. ఒకొక్కటి 15 కిలోల బరువు ఉన్నాయి. ఒక్కో చేపను రూ.1500లకు విక్రయించారు. చెరువులో నీళ్ల అడుగంటాయి. దీంతో లోపల ఉండే గ్యాస్ కట్ చేపలు దొరికాయని మత్స్యకారుడు రాజేందర్ తెలిపారు. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు.

### ములుగు జిల్లాలో ఘనంగా ప్రారంభమైన యువజన, క్రీడల వారోత్సవాలు



తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మే 18

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 6 రోజుల కార్యక్రమం :: యువజన క్రీడల శాఖ అధికారి బి.రామ్మోహన్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, ములుగు జిల్లాలో ఈనెల 18 నుండి 23 వరకు యువజన మరియు క్రీడల వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి బి. రామ్మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం మే 18న జిల్లా,మండల స్థాయిలలో ఫిట్ ఇండియా యాక్టివ్ తెలంగాణ మారథాన్ అండ్ ఫిజికల్ లిటరసీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. జిల్లా స్థాయిలో ఉదయం 8:30 గంటలకు సంక్షేమ భవనం నుండి ప్రారంభమైన ఈ రన్‌కు క్రీడా సంఘాలు, విద్యార్థులు, కోచ్‌లు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 18-05-2026 ఫిట్ , యాక్టివ్ తెలంగాణ: మారథాన్, ఫిజికల్ లిటరసీ జిల్లా, మండల, స్థాయి 19-05-2026 కెరీర్, స్కిల్ డెవలప్‌మెంట్ డే -- నైపుణ్యాల సాధికారత, ఉజ్వల భవిష్యత్తు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి 20-05-2026 యూత్ దర్షిప్ సమ్మిట్ -- లక్ష్యంతో నడవండి, భవితకు స్ఫూర్తినివ్వండి జిల్లా స్థాయి 21-05-2026 ప్లే & పార్టిసిపేట్ -- స్పోర్ట్స్ డేజిల్లా స్థాయి 22-05-2026 సెర్వ్ & సపోర్ట్ -- క్లీన్ తెలంగాణ కోసం యువత మండల, సెంబ్లీ & జిల్లా స్థాయి 23-05-2026 ఉద్యోగ సాధన -- ప్రతిభకు తగిన అవకాశాల కల్పన జిల్లా స్థాయి ములుగు జిల్లాలోని క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, యువతీ యువకులు, విద్యార్థులు ఈ ఆరు రోజుల పాటు జరిగే వివిధ కార్యక్రమాలలో అత్యధిక సంఖ్యలో పాల్గొని, ఈ యువజన క్రీడా వారోత్సవాలను విజయవంతం చేయవలసిందిగా జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఆ ప్రకటలో కోరారు.

## అడవి మంటలపై నిర్వహించిన మాక్ డ్రిల్ ను పరిశీలించిన








-జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మే 18:

ములుగు జిల్లా తాడ్వాయి డివిజన్ పరిధిలోని తాడ్వాయి టీ రేంజ్, లవ్వల సెక్షన్ దేవునిగుట్ట వెస్ట్ బీట్‌లో అడవి మంటల నిర్వహణపై మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు పరిశీలించారు. సోమవారం ములుగు జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అడవి మంటల మాక్ డ్రిల్ ను జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా తో కలిసి మాక్ డ్రిల్ తీరును పరిశీలించారు. 39వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ విక్రమ్ సింగ్ ఠాకూర్ మాక్ డ్రిల్ కు పరిశీలకుడిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అడవి మంటలు సంభవించడానికి గల కారణాలు, వాటిని నివారించే చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అడవి మంటల వల్ల వన్యప్రాణులు, అటవీ సంపద, పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించారు. ఎవరు కూడా ఎట్టి పరిస్థితుల్లో అడవికి నిప్పు అంటించరాదని ఉద్దేశపూర్వకంగా అటవీ ప్రాంతానికి హాని కలిగిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విన్యాసంలో భాగంగా సిబ్బంది అడవి మంటలను సురక్షితంగా అదుపు చేసే విధానాలను అడవి ప్రత్యక్షంగా ప్రదర్శించారు. క్విక్ రెస్పాన్స్ టీం బ్లోయర్స్, రేకర్స్, బీటర్స్, ఫైర్ రేక్ వంటి అగ్నిమాపక పరికరాల వినియోగాన్ని వివరించింది. మంటలు వ్యాపించకుండా కౌంటర్ ఫైర్ లైన్లను సృష్టించే విధానాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది, పోలీస్, ఫైర్, వైద్య, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలి





-విపత్తుల నిర్వహణపై మాక్ ఎక్సర్సైజ్ విజయవంతం.

-జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మే 18:

ప్రజలు, అధికారులు వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, సంబంధిత శాఖల అధికారులు సంసిద్ధంగా ఉండాలని, విపత్తుల నిర్వహణపై అందరికీ అవగాహన కల్పించాలని, వర్షాకాలంలో సంభవించే పరిణామాలపై ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు అన్నారు. సోమవారం రాబోయే వర్షాకాలంలో వరద పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ములుగు జిల్లాలో మాక్ ఎక్సర్సైజ్ నమూనా కసరత్తును జిల్లా యంత్రాంగం, రెవెన్యూ, పోలీస్, ఫైర్, సీఆర్పీఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ ప్రత్యేక బృందాలు అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాయి. ములుగు జిల్లాలో మొదటగా బండారుపల్లి గ్రామ శివారులోని రాళ్లవాగు ఉధృతంగా ప్రవహిస్తే వరద నీరు వివేకానంద కాలనీ లోతట్టు ప్రాంతాల ఇళ్లలోకి ప్రమాదకర స్థాయిలో చేరే అవకాశం ఉండటంతో, కాలనీలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రత్యామ్నాయ ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించే విధానం, సెర్చ్ అండ్ రెస్క్యూ చేసిన టీజీఎస్‌డీఆర్ఎఫ్, సీఆర్పీఎఫ్ ప్రత్యేక బృందాల మాక్ ఎక్సర్సైజ్ స్థానిక గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఫ్లాష్ అండ్ రెస్క్యూ ఎక్సర్సైజ్‌లో భాగంగా బండారుపల్లి రాళ్లవాగులో వరదల్లో మునిగిపోతున్న వారిని రెస్క్యూ చేసే విధానం, మృతదేహాల రికవరీ, వాగు ఒడ్డుకు చిక్కుకుపోయిన వారిని కాపాడే విధానాన్ని టీజీఎస్‌డీఆర్ఎఫ్ ప్రత్యేక బృందాలు సాహసోపేతంగా ప్రదర్శించాయి. బండారుపల్లి గ్రామంలోని జ్యోతిరావు పూలే కాలనీలో వరద ప్రవాహంలో గ్రామం పూర్తిగా మునిగిపోయి, స్థానికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఇంటి పైకప్పులపై చిక్కుకున్న వారిని రోప్ ద్వారా తరలించిన విధానం, వారి ధైర్యసాహసాలు స్థానిక ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయి. కృష్ణ కాలనీ, పాల్‌సాబ్‌పల్లి గ్రామాల్లో రెస్క్యూ ఆపరేషన్ మాక్ ఎక్సర్సైజ్, బాధితులను పునరావాస కేంద్రాలకు, మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే విన్యాసాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ధడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ప్రకృతి విపత్తులు అనుకోకుండా సంభవించే ప్రమాదాలని పేర్కొన్నారు. అతివృష్టి, క్లౌడ్ బస్ట్ వంటి అనుకోని సంఘటనల వల్ల సంభవించే వరదల సమయంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వరదల సమయంలో చేపట్టవలసిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించడం వల్ల సిబ్బందికి సంసిద్ధత లభిస్తుందని తెలిపారు. ములుగు జిల్లాలో గతంలో జరిగిన ఘటనలను ఆధారంగా చేసుకుని, భవిష్యత్తులో అనుకోకుండా ప్రమాదాలు సంభవిస్తే అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మాక్ డ్రిల్ నిర్వహించిన తీరు అభినందనీయంగా ఉందని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారని కొనియాడారు. పూర్తి మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమానికి చల్వాయి 5వ బెటాలియన్ డీఎస్పీ టీ.వి. ధర్మారావు, సీఆర్పీఎఫ్ కమాండెంట్ జాంగ్ షేర్ పరిశీలకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, ఆర్డీఓ వెంకటేష్, పోలీస్, ఫైర్, వైద్య, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఎలక్ట్రిసిటీ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం






-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 18, తెలంగాణ పత్రిక

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోగ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం రోజున నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 37 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే. మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని.

## వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ మహిళపై లైంగిక దాడికి యత్నం

-వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు

వెల్దుర్తిమండల ప్రతినిధి, మే 18 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామంలో మహిళపై లైంగిక దాడి యత్నం ఆదివారం జరిగినట్లు వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు.వివరాలు వెళ్తే ఓ గ్రామంలో బాధితురాలు తన కుమారులతో కలిసి గ్రామానికి చెందిన చాకలి పోచయ్య ఇంట్లో ఉంటుంది ఆదివారం మధ్యాహ్నం పోచయ్య తన ఐదుగురు స్నేహితులతో కలిసి ఇంటికి వచ్చి కోడి మాంసం వడ్డించుకుని మద్యం సేవించినట్లు తెలిపారు. తన కుమారుడు ఇంటికి వచ్చి తనను నిద్ర లేపగా తన దుస్తులు సరిగ్గా లేకపోవడంతో గమనించినట్లు ఆమెఅన్నారు. తానుస్పృహలే ని సమయంలో పోచయ్య అతని స్నేహితులులేరా తనపై మరి ఎవరైనాలైంగిక దాడికి ప్రయత్నించవచ్చని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. ఈమేరకు బాధితు రాలుఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సంఘటన జరిగిన పూర్తి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు తెలిపారు.

# సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్ కు అరుదైన గౌరవం దక్కింది

-హ్యూమన్ రైట్స్ డిఫెండర్ అవార్డు అందుకున్నసర్పంచ్ గుర్రాల శ్రీనివాస్.

దుబ్బాక, మే18 (తెలంగాణ పత్రిక):

దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు, గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్‌కు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. మే16న గోవాలో నిర్వహించిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కాన్ఫరెన్స్ 2026 కార్యక్రమంలో ఆయనకు హ్యూమన్ రైట్స్ డిఫెండర్ అవార్డు 2026 ప్రదానం చేశారు.దేశవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, రాజ్యాంగ హక్కుల సాధన కోసం కృషి చేస్తున్న ప్రముఖ సామాజిక కార్యకర్తలు, న్యాయవాదులు, ప్రజాసంఘాల నాయకులు, మేధావులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన ఈ అంతర్జాతీయ సదస్సు విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. సమాజంలో అణగారిన వర్గాల పక్షాన నిలబడి సేవలందిస్తున్న వ్యక్తులను గుర్తించి సత్కరించడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం అని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు అడ్వకేట్ శ్రీ రాగసందేశ్, నేషనల్ ప్రెసిడెంట్ శ్రీ కొంగర అనిల్ కుమార్ చేతుల మీదుగా గుర్రాల శ్రీనివాస్ అవార్డును స్వీకరించారు. పలువురు ప్రముఖులు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న నాయకులకు ఇలాంటి అంతర్జాతీయ స్థాయి గుర్తింపులు రావడం సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గుర్రాల శ్రీనివాస్ గత అనేక సంవత్సరాలుగా దళితులు, బడుగు బలహీన వర్గాలు,



అణగారిన వర్గాల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తున్నారు. సామాజిక అన్యాయం, వివక్ష, హక్కుల ఉల్లంఘనలపై ఆయన చేస్తున్న పోరాటం అనేక మంది బాధితులకు న్యాయం అందించే దిశగా కీలక పాత్ర పోషిస్తోందని సభలో పలువురు కొనియాడారు. గుర్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ గౌరవం నా ఒక్కరికి సంబంధించినది కాదు. సమాజంలో న్యాయం కోసం, హక్కుల కోసం పోరాడుతున్న ప్రతి సామాన్యుడికి చెందిన గౌరవం ఇది. భవిష్యత్తులో రాజ్యాంగ పరిరక్షణ, మానవ హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం మరింత కట్టుబాటుతో పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మానవ హక్కుల సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు, అభిమానులు గుర్రాల శ్రీనివాస్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# ఎస్ ఐ ఆర్ లో భాగంగా ప్రతి ఇంటింటికి జాగ్రత్తగా సర్వేలు చేయాలి తహసిల్దార్





ఓదెల 18 తెలంగాణ పత్రిక

ఓదెల మండలంలోని రైతు వేదికలో ఎస్ ఐ ఆర్ 2026 పై అవగాహన కార్యక్రమం మండల తహసిల్దార్ దిరాజ్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఇందులో భాగంగా తహసిల్దార్ మాట్లాడుతూ జూన్ 25 2026 నుండి ఎస్ ఐ ఆర్ లో భాగంగా ప్రతి ఇంటింటికి సర్వే నిర్వహించడం జరుగుతుంది కావున అందరు ఓటర్లు తమ ఉరిలోని బిఎల్ ఓల ద్వారా ఓటర్ మాపింగ్ చేపించుకోవాలని విజ్ఞప్తి చేసారు ఇందుకోసం 2002 వోటర్ లిస్టులోని వివరాలు ఒక్కవేళ 2002 లో ఓటరుగా నమోదైతే లేదా యొక్క తల్లి తండ్రులు లేదా తాత నానమ్మల వివరాలు సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు చివరి ఎస్ ఐ ఆర్ 2002 లో జరిగింది కావున వాటి వివరాలు ఓటర్స్. ఎక్. గోవ్. ఇన్. ద్వారా సెర్చ్ చేసుకునే అవకాశం ఉంది అని తెలిపారు దీనికి అందరూ సహకరించావలసిశీధిగా .విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్లు రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి పల్లె కనకయ్య గంగిశెట్టి ప్రభాకర్ గోలి లింగారెడ్డి మధ్యన వెన రవి తోపాటు ఇతర ప్రజాప్రతినిధులు గిర్ధవర్లు, వివో ఏ లు, రేషన్ డీలర్లు, బి ఎల్ వో లు లు , జి పి ఓ లు మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు

# దమ్మపేటలో ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ 2ఖ రన్

-పరిగెత్తుతూ ఉత్సాహం నింపిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

దమ్మపేట, మే18, తెలంగాణ పత్రిక

దమ్మపేట ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా సోమవారం దమ్మపేట మండల కేంద్రంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ 2ఖ రన్ కార్యక్రమాన్ని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక యువత, విద్యార్థులు, పోలీస్ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, విద్యా శాఖ తదితర అధికారులు, క్రీడాభిమానులు పాల్గొని ఉత్సాహంగా పాల్గొని పరిగెత్తారు. ఈ క్రమంలో ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రతి ఒక్కరూ రోజూ వ్యాయామం, నడక, క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని ఎమ్మెల్యే జారే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిని అభినందించి యువత చెడు వ్యాసనాల వైపు వెళ్లకుండా క్రీడల పై ఆసక్తి చూపాలని సూచించారు. మండలానికి ఒక క్రీడా మైదానం, క్రీడా వారోత్సవాల్లో భాగంగా ఏదొక ఒక ప్రతీ పంచాయతీ పరిధిలో నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎం.ఈ.ఓ జగపతి, ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, మండల



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కక్కిరాల రమేష్, కార్యదర్శి బండి అనంత కుమార్, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, గోపి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాకా రమేష్, వనమాల శ్రీనివాసరావు, రొయ్యల కుమార్, అన్నవరపు నాగేంద్రరావు, పిట్టల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల భాగంగా 2కె రన్, యోగ నిర్వహణ... ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//మే 18:(తెలంగాణ పత్రిక):-

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రగతి ప్రణాళిక లో భాగంగా సోమవారం రోజు మిర్యాలగూడ ప్రభుత్వ కళాశాల మైదానంలో యోగ కార్యక్రమం మరియు 2కె రన్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధ బాలకృష్ణ, ఎంఆర్ఓ, ఎంఈఓ, కౌన్సిలర్లు, వార్డ్ ఇన్‌చార్జీలు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధ బాలకృష్ణ మాట్లాడుతూ యోగ మన ఆరోగ్యానికి మానసిక ప్రశాంతతకు మరియు శారీరక దృఢత్వానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగాను భాగంగా చేసుకొని ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. అలాగే 2కె రన్ ద్వారా యువతలో ఆరోగ్య చైతన్యం, క్రమశిక్షణ మరియు ఫిట్‌నెస్‌పై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా కొనసాగింది.

# మెడికల్ షాపుల బంద్ విజయవంతం చేయాలి

-బందుకు సహకరించాలని తహసిల్దార్, ఎస్సైకి ముందస్తు వినతి పత్రం అందజేత

-గంభీరావుపేటలో బంద్ పోస్టర్ ఆవిష్కరణ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 18

ఏఐఓసిడి ఆధ్వర్యంలో బుధవారం దేశవ్యాప్తంగా తలపెట్టిన మెడికల్ షాపుల బంద్ ను విజయవంతం చేయాలని మండల మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి చింతల వెంకటేశం, ఈరవేణి సంజీవ్ పిలుపునిచ్చారు. సోమవారము రోజున గంభీరావుపేట మండల కేంద్రంలో మండల మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బంద్ పోస్టర్ ఆవిష్కరించారు. బంద్ పురస్కరించుకొని ముందస్తుగా తహసిల్దార్, ఎస్ఐలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆన్లైన్ మందుల విక్రయాల ద్వారా ప్రజల ఆరోగ్యం దెబ్బతినడంతోపాటు, ఆంటీబయాటిక్ నార్కోటిక్ తదితర మందులు నేరుగా విక్రయిస్తున్నారని ఆరోపించారు. అధిక డిస్కౌంట్లతో ఆన్లైన్ వ్యాపారం చేస్తూ మెడికల్ షాప్ లపై జీవనాధారం కొనసాగిస్తున్న పలువురు చిన్న వ్యాపారాలు ఆన్లైన్ వ్యాపారం ద్వారా రోడ్డున పడే అవకాశాలు ఏర్పడుతున్నాయని అన్నారు. వాటిని నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం ఆన్లైన్ వ్యాపారంపై ఉన్న రెండు జీవోలు తక్షణ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవోల రద్దు కొనసాగే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ బందుకు సహకరించాలని కోరారు. నిత్యం బీపీ, షుగర్ తదితర మందులు వాడే ప్రజలు ముందస్తుగా మందులు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల మెడికల్ అసోసియేషన్ చెందిన పలువురు సభ్యులు పాల్గొన్నారు.




## రోడెక్కిన అన్నదాత.. లారీలు రాక.. ధాన్యం పోక..

-లారీలు రాక ధాన్యం తరలక.



పాపన్నపేట, ప్రతినిధి మే 18:(తెలంగాణ పత్రిక)

ధాన్యం తరలించేందుకు లారీలు ఏర్పాటు చేయడం లేదని సోమవారం మండల పరిధిలోని మిన్పూర్ రైతులు రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. దీంతో మెదక్-బోడుమటపల్లి రహదారిపై ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ధాన్యం తరలింపులో వాహనాలు ఏర్పాటు చేయడంలో అధికారులు విఫలం అయ్యారని, వాతావరణం మార్పులతో అకాల వర్షాలు సంభవిస్తే ధాన్యం తడిసిపోయే అవకాశాలు మెండుగా ఉన్నాయని, కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పేరుకు పోతుండగా, వాటిని తరలించేందుకు అవసరమైన లారీలు అందుబాటులో లేక రైతులు రోడెక్కే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుల తరబడి ధాన్యం తూకం కాకపోవడంతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రైతులు రాత్రింబవళ్లు అక్కడే కాపలా కాస్తున్నామన్నారు. తుకం పూర్తయిన ధాన్యాన్ని మిల్లులకు తరలించకపోవడంతో కొత్తగా వచ్చిన ధాన్యానికి స్థలం లేక కేంద్రాలు కిక్కిరిసిపోయాయని వాపోయారు. లారీలు సరిపడా ఏర్పాటు చేయడంలో అధికారుల వైఫల్యం కారణంగా సమస్య మరింత తీవ్రమైందని రైతులు ఆరోపిస్తున్నారు. హమాలీలు, వాహనాల కొరతగా ఉండటంతో లోడింగ్ పనులు నెమ్మదిగా సాగుతున్నాయని, ధాన్యం తరలించిన లారీలు మిల్లులలో ధాన్యం బస్తాలు దింపుకోవడం లేదని దీంతో ఒక్కో మిల్లు వద్ద పదుల సంఖ్యలో లారీలు ధాన్యం బస్తాలతో రెండు, మూడు రోజులపాటు నిలిచిపోతుండడంతో లారీల కొరత ఏర్పడిందని, నిర్వాహకులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ రైతులు ససేమిరా అంటూ భీష్మించి కూర్చుండడంతో ఈ విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ రైతులను నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా వినకుండా రోడ్డుపై బైఠాయించడంతో స్థానిక తహసిల్దార్ కు ఎస్ఐ ఫోన్ లో తెలపడంతో లారీలు కేంద్రానికి సమకూర్చుతానని తెలపడంతో శాంతించిన రైతులు నిరసనను విరమించారు.

## ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కేటీఆర్ చొరవ తీసుకోవాలి: సీఐటీయూ డిమాండ్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 18, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కోడం రమణ ఆశా వర్కర్ల సమస్యలపై స్పందిస్తూ, ప్రభుత్వం ఆశా వర్కర్లను శ్రమ దోపిడీకి గురిచేస్తోందని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఫిక్స్‌డ్ వేతనం రూ. 18,000 అందేలా చర్యలు తీసుకోవాలని, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ కృషి చేయాలని డిమాండ్ చేశారు.సోమవారం ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిరిసిల్లలో ఆశా వర్కర్లు భారీగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఫిక్స్‌డ్ వేతనం రూ. 18 వేల రూపాయలు అమలు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో కేటీఆర్ క్యాంప్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా కోడం రమణ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు ప్రభుత్వం న్యాయం చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్య తెలంగాణ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం అన్యాయమని అన్నారు.ఆశా వర్కర్లకు రూ. 18 వేల ఫిక్స్‌డ్ వేతనం, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కల్పించాలని, పని భారం తగ్గించాలని కోరారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జోక్యం చేసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే రాబోయే రోజుల్లో ఆశా వర్కర్ల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్రకళ, నిర్మల, లావణ్య, సునంద, రేణుక, లక్ష్మి, రజిత, వాణి, స్వప్న, పద్మ, లలిత, జ్యోతి, రజిని, సుజాత, మమత, రమాదేవి, నీరజ, మానస, బాలలక్ష్మి, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# ‘పెద్ది’ ట్రైలర్ వచ్చేసింది..

## థియేటర్లలో మెగా జాతర ఖాయం!




గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, ‘ఉప్పెన’ ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ‘పెద్ది’ ట్రైలర్ వచ్చేసింది. సోమవారం సాయంత్రం 4.05 గంటలకు ముంబయి వేదికగా గ్రాండ్‌గా విడుదలైంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ట్రైలర్ చూస్తుంటే థియేటర్లలో మెగా జాతర ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా రామ్‌చరణ్ మేకోవర్, ఆయన నటన, డైలాగ్స్ ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పించేలా ఉన్నాయి. ముఖ్యంగా యాక్షన్ సీన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. గ్రామీణ నేపథ్యం ఉన్న స్పోర్ట్స్ డ్రామాను దర్శకుడు బుచ్చిబాబు ఎంత ఎమోషనల్‌గా తెరకెక్కించారో ట్రైలర్ స్పష్టం చేస్తోంది. చరణ్ గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి ఆటగాడిగా ఎదగడం గమనించొచ్చు. ఏఆర్ రెహ్మాన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, రత్నవేలు విజువల్స్ ట్రైలర్‌ను నెక్ట్స్ లెవెల్‌కు తీసుకెళ్లాయి. రామ్‌చరణ్ చెప్పిన కొన్ని డైలాగ్స్ ఇప్పటికే సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. “మీరందరూ నేను ఆడానని అనుకుంటున్నారు. నేను పోరాడాను సారు...” ఈ డైలాగ్ సినిమాలోని చరణ్ క్యారెక్టర్ తీవ్రతను, పోరాటాన్ని తెలియజేస్తోంది. “మాటలతో కాదు.. ఆటతో బరిలో గెలిచే మగతనం ఎవరికి ఉందో రమ్మను” అనే డైలాగ్ మాస్ ఆడియన్స్‌కు గూస్‌బంప్స్ తెప్పించేలా ఉంది. మొత్తంగా ‘పెద్ది’ ట్రైలర్ సినిమాపై అంచనాలను ఓ రేంజ్‌కు తీసుకెళ్లింది. కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు మనసుకు హత్తుకునే ఎమోషన్స్ ఉన్న పక్కా పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ మెటీరియల్‌లా ఇది కనిపిస్తోంది. జూన్ 4న థియేటర్లలో చరణ్ బాక్సాఫీస్ వేట ఎలా ఉండబోతుందో చూడాలి! వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ రాజ్ కుమార్, జగపతి బాబు, ఉపేంద్ర లిమయే, కృతిశెట్టి, దివ్యేందు శర్మ వంటి భారీ తారాగణం ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## ఒంటరిగా ఉండేందుకు కూడా సిద్ధమే



బాలీవుడ్ యంగ్ హీరోయిన్ సారా అలీ ఖాన్, రకుల్ ప్రీత్ సింగ్, వామికా గబ్బి, ఆయుష్మాన్ ఖురానా ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం ‘పతి పత్ని ఔర్ వో దో’ ఇటీవల మే 15న విడుదలై, బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకుపోతోంది. నేటితరం ప్రేమకథలు, ఆధునిక వైవాహిక బంధాల్లో ఎదురయ్యే ఆచరణాత్మక సమస్యలను ఈ సినిమాలో ఎంతో ఆసక్తికరంగా చూపించడంతో ప్రేక్షకులకు ఇది బాగా కనెక్ట్ అవుతోంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సారా అలీ ఖాన్ పెళ్లి బంధంపై తనకున్న ప్రాక్టికల్ ఆలోచనలను, తన వ్యక్తిగత అభిప్రాయాలను ఎంతో ఓపెన్‌గా పంచుకున్నారు. తన వ్యక్తిగత జీవితంలో, చుట్టుపక్కల కొన్ని పెళ్లి బంధాలు విఫలమై విడిపోవడాన్ని కళ్లారా చూసిన సారా, వివాహం అనే వ్యవస్థను కేవలం ఊహల్లో చూసి తేలిపోనని స్పష్టం చేశారు. మనం పెరిగిన వాతావరణం, మన చుట్టూ చూసే సంఘటనల నుంచే మన ఆలోచనలు పుడతాయని పేర్కొంటూ, హడావుడిగా పెళ్లి చేసుకుని బాధపడే కంటే కాస్త సమయం తీసుకుని సరైన వ్యక్తి దొరికే వరకు వేచి చూడటం ఎంతో ఉత్తమమని ఆమె అభిప్రాయపడ్డారు. ఒకవేళ తన జీవితంలోకి సరైన భాగస్వామి దొరకకపోతే, ఎవరికోసం తనను తాను మార్చుకోకుండా జీవితాంతం ఒంటరిగా ఉండటానికైనా సిద్ధమేనని సారా తెగేసి చెప్పారు. నన్ను ఎవరో వచ్చి సంపూర్ణురాలిగా చేయాల్సిన అవసరం లేదని, ఒక సంపూర్ణమైన మనిషిగా సొంతంగా ఎదగడానికే తాను ప్రాధాన్యత ఇస్తానని సారా ఈ సందర్భంగా స్పష్టం చేశారు. తనకంటూ ఉన్న ప్రత్యేక గుర్తింపును గౌరవిస్తూ, తన సంతోషాన్ని పంచుకునే వ్యక్తి దొరికినప్పుడే పెళ్లి గురించి ఆలోచిస్తానని చెబుతూ, ప్రస్తుతానికి మాత్రం తన పూర్తి దృష్టి కేవలం కెరీర్, సొంత ఎదుగుదల, సినిమాలపైనే ఉందని ఆమె క్లారిటీ ఇచ్చారు.

## రాత్రి 11.52 గంటలకు ‘డ్రాగన్’ గ్లింప్స్..

## అధికారికంగా ప్రకటించిన మేకర్స్





యంగ్ టైగర్ ఎన్టీఆర్, సంచలన దర్శకుడు ప్రశాంత్ నీల్ కలయికలో వస్తున్న పాన్ ఇండియా చిత్రం ‘డ్రాగన్’ (ప్రచారంలో ఉన్న పేరు) నుంచి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న అప్‌డేట్ వచ్చేసింది. ఎన్టీఆర్ పుట్టినరోజు (మే 20) సందర్భంగా ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఏకంగా 4 నిమిషాల 35 సెకన్ల సుదీర్ఘ నిడివితో ఈ గ్లింప్స్ ఉండబోతుండటం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ‘డ్రాగన్’ రాత్రి 11:52 గంటలకు ఈ గ్లింప్స్‌ను విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లతో పాటు ఎంపిక చేసిన కొన్ని థియేటర్లలో కూడా ఈ వీడియోను ప్రదర్శించనున్నారు. ఇప్పటికే ఈ భారీ గ్లింప్స్‌కు సెన్సార్ బోర్డు నుంచి U/A 16 రేటింగ్‌తో ధ్రువీకరణ పత్రం కూడా లభించింది. “విధ్వంసం మరో రేంజ్‌లో ఉంటుంది” అంటూ మేకర్స్ ఇచ్చిన క్యాప్షన్ అంచనాలను మరింత పెంచేసింది. ‘ఆర్ఆర్ఆర్’, ‘దేవర’ వంటి భారీ చిత్రాల తర్వాత ఎన్టీఆర్ నుంచి వస్తున్న సినిమా కావడం, ‘కేజీఎఫ్’, ‘సలార్’ చిత్రాలతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ప్రశాంత్ నీల్ దర్శకుడు కావడంతో ‘డ్రాగన్’పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటివరకు ఫస్ట్ లుక్ కూడా విడుదల కాకపోవడంతో నిరాశలో ఉన్న అభిమానుల ఆకలి తీర్చేలా ఈ భారీ గ్లింప్స్ ఉండబోతోందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

## టాక్సిక్ సినిమా ఆలస్యం పై నోరు విప్పిన యశ్



హీరో యశ్ తన కొత్త సినిమా ‘టాక్సిక్’ ఆలస్యం పై నోరు విప్పారు. ఈ చిత్రాన్ని గ్లోబల్ లెవెల్లో ప్లాన్ చేస్తున్నట్లు వివరించారు. అందుకే విడుదల తేదీని వాయిదా వేయాల్సి వచ్చిందని వెల్లడించారు. గీతూ మోహన్ దాస్ ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. టాక్సిక్ సినిమా జూన్ 4న విడుదల కావాల్సింది. కానీ ఈ ప్రాజెక్ట్‌ను మరింత పెద్దగా మార్చాలని నిర్ణయించారు. దీనివల్ల అభిమానులు నిరాశ చెందుతారని యశ్ అంగీకరించారు. భారత్‌లో షూటింగ్ మొదలవగానే విడుదలపై అంచనాలు ఉంటాయని అన్నారు. కానీ తన విజన్ మాత్రం చాలా పెద్దదని చెప్పారు. భారత్‌లో సినిమా ప్రకటించగానే మార్కెటింగ్ మొదలవుతుందని యశ్ అన్నారు. కానీ హాలీవుడ్‌లో సినిమా పూర్తయ్యాకే వ్యాపారం జరుగుతుందని చెప్పారు. అక్కడ పెట్టుబడిదారులు మొత్తం సినిమా చూశాకే నిర్ణయం తీసుకుంటారన్నారు. టాక్సిక్ సినిమాను కూడా అదే స్థాయిలో ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. అందుకే కొంచెం సమయం పడుతుందని, ఫ్యాన్స్ అర్థం చేసుకోవాలని కోరారు.

## సల్మాన్ షర్ట్‌లెస్ ఫొటోకు ఫ్యాన్స్ ఫిదా... ఆ క్యాప్షన్ ఆంతర్యమేంటి



బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ సోషల్ మీడియాలో ఎప్పుడు యాక్టివ్‌గా ఉంటారు. తన సినిమాల అప్‌డేట్స్‌తో పాటు వ్యక్తిగత విషయాలను కూడా పంచుకుంటూ అభిమానులను అలరిస్తుంటారు. తాజాగా ఆయన ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన ఒక పోస్ట్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. తనదైన శైలిలో షర్ట్‌లెస్ ఫొటోను షేర్ చేసిన సల్మాన్, దానికి జత చేసిన తాత్వికమైన క్యాప్షన్ అందరినీ ఆలోచింపజేస్తోంది. ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్‌గా మారింది. డిమ్ లైటింగ్‌లో ఉన్న గదిలో సోఫాపై పడుకుని ఉన్న షర్ట్‌లెస్ ఫొటోను పంచుకున్న సల్మాన్ ఖాన్, తన ఫిట్‌నెస్‌ను మరోసారి ప్రదర్శించారు. అయితే, ఈసారి అందరి దృష్టిని ఆకర్షించింది ఆయన రాసిన క్యాప్షన్. “ఒంటరిగా ఉండటానికి రెండు మార్గాలున్నాయి. ఒకటి ‘అలోన్’ (సూశ్రీశీఅవ), రెండోది ‘లోన్లీ’ (ూశీఅవశ్రీఎ). ‘అలోన్’గా ఉండటం అనేది మన ఇష్టపూర్వక ఎంపిక. కానీ, ఎవరూ మనతో ఉండటానికి ఇష్టపడనప్పుడు వచ్చేది ‘లోన్లీ’నెస్... ఇక దీని తర్వాత ఏం చేయాలో మీరే ఆలోచించుకోండి” అంటూ ఆయన రాసుకొచ్చారు. ఈ క్రిప్టిక్ పోస్ట్ వెనుక ఆంతర్యం ఏంటని అభిమానులు, నెటిజన్లు చర్చించుకుంటున్నారు. సల్మాన్ పోస్ట్‌పై సినీ ప్రముఖులు, అభిమానుల నుంచి పెద్ద ఎత్తున స్పందనలు వస్తున్నాయి. 2005లో ఆయనతో ‘లక్కీ’ చిత్రంలో నటించిన హీరోయిన్ స్నేహా ఉల్లాల్ స్పందిస్తూ, “ఓరి దేవుడా ఆది... ‘లక్కీ’ సినిమా టైమ్‌లో ఇవన్నీ ఎందుకు చేయలేదు?” అని సరదాగా కామెంట్ చేశారు. ఆ చిత్రంలో సల్మాన్ పాత్ర పేరు ఆదిత్య శేఖ్రి (ఆది). ఇక, సల్మాన్ సన్నిహితురాలు ఇలియా వంతూర్ ఫైర్ ఎమోజీలతో తన స్పందనను తెలియజేసింది. వీరితో పాటు కొరియోగ్రాఫర్ రెమో డిసౌజా, నటులు వత్సల్ సేఠ్, అనితా హస్సానందాని కూడా ఫైర్ ఎమోజీలను పోస్ట్ చేశారు. “వయసు కేవలం ఒక సంఖ్య మాత్రమే”, “ఇక మాకు నిద్ర ఎలా వస్తుంది?” అంటూ అభిమానులు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన సల్మాన్, తాను తన జీవితంలో ఇప్పటివరకు ఏ స్క్రిప్టునూ పూర్తిగా చదవలేదని, కేవలం కథను వింటానని చెప్పడం గమనార్హం. ‘రాజా శివాజీ’ చిత్రంలో అతిథి పాత్రలో కనిపించిన సల్మాన్, త్వరలో ‘మాతృభూమి’ అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143